OTI, VIJAYAWADA Regd; No. HVJ 37

ఆంధ్రజ్యోతి
సచిత్ర వారపత్రిక

మీ కుటుంబానికి ఉత్తమ కాలక్షేపం వారం వారం తప్పక చదవండి.

వెల: 60 పైసలు

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

ఉదయం

★★★ Telephones: 74212, 7344

సంపుటి 15
సంచిక 201

విజయవాడ, జనవరి 23, 1975 గురువారం

6 పేజీలు
25 పైసలు

ముఖ్య ప్రకటన

మా వద్ద మదనపల్లి వాస్తవ్యుడు వెంకటరమణరాజు అనే వ్యక్తి ఒక నెలరోజులు పనిచేసి వెంగతనము చేసినందువలన అతనిని పనినుండి తీసివేసియున్నాము. అతను ఇక్కడ పోటోలు కొన్ని దొంగిలించి నా పేషంట్లను చూపించి పలుమందికి పలురకములుగా కట్టుకథలు చెప్పి డబ్బులు తీసుకొంటున్నట్లు చాలామంది ఉత్తరములు వ్రాసినారు
దయచేసి వాని మాటలకు మోసపోవుము వైకము ఇవ్వరాదని కోరుచున్నాము. దయచేసి వానిని దగ్గరలోనున్న పోలీసువారికి అప్పగించవలసినదిగా కోరుచున్నాము.

ఇట్లు,
డాక్టరు సుంకు బలరామ్
లస్మా స్పెషలిస్టు, ఒంగోలు.

లోకంతీరు

"పలకర్తారోని అనుపత్రిలో పనిచేయుదును ఎలుకలు తినివేయాలుట!"

"మామూలుగా అనుపత్రి ఎలకలు మందులు తింటాయి. అవి వాటివరకూ రావడం లేదేమో."

"అసమ్మతి వర్గీయుల ఎత్తుగడను ఎదుర్కొనడానికి సిద్ధంగా వున్నాను"

ముఖ్యమంత్రి ప్రకటన: స్పీకర్ పదవికి అభ్యర్థి నియామకంపై లెజిస్లేచర్‌పార్టీ అనుమతి పొందడానికి శ్రీ వెంగళరావు నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 22— రాష్ట్ర శాసనసభాపతి పదవికి అభ్యర్థి నియమించే అధికారాన్ని స్వీకరించేందుకు, కాంగ్రెసు శాసనసభ పార్టీ సమావేశాన్ని జనవరి 27 వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంటకు ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేటి పాత్రికేయ సమావేశంలో ప్రకటించారు.

సభాపతి పదవికి తాను ఒక అభ్యర్థిని పేరుతున్నట్టు మాజీ ముఖ్యమంత్రులు శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ పి. వి. నరసింహారావు అనుయాయులైన అసమ్మతి వర్గం లెజిస్లేటర్లు అంతకుముందు చేసిన సవాలును ధృఢంగా ఎదుర్కొనడానికి సిద్ధంగా వున్నానని ఈ నిర్ణయం తైకొన్నారు.

శ్రీ పి. రంగారెడ్డిని ఆర్థిక మంత్రిగా నియమించినందున సభాపతి పదవికి ఖాళీ ఏర్పడింది. జనవరి 27వ తేదీ సాయంత్రం ఐదుగంటలకు నామినేషన్ల స్వీకరణకు తుదిగడువుగా నిర్ణయించారు. మరుసటి రోజు అసెంబ్లీ స్పీకర్‌ను ఎన్నుకుంటుంది.

శాసనసభ సమావేశాలు జరిగే రోజుల్లో మధ్యాహ్నం 2 గంటకు ప్రారంభమవుతుంది.

ఇంతకుముందు, కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సమావేశాన్ని ఆరోజు సాయంత్రం ఐదుగంటలకు ఏర్పాటు చేశారు. అయితే సభాపతి పదవికి అభ్యర్థిని ఎన్నిక చేసే హక్కు పార్టీకి వున్నదని అసమ్మతి వర్గీయులు పేర్కొన్నందున, ముఖ్యమంత్రి పార్టీని ప్రోసీజరు ప్రకారం నడిపిస్తున్నారని ఆరోపించినందున, లెజిస్లేచర్ పార్టీ సమావేశాన్ని జనవరి 27వ తేదీ మధ్యాహ్నం ఒంటి గంటకు ఏర్పాటుచేసి, అసమ్మతి వర్గీయులకు ముఖ్యమంత్రి ఎదురు సవాలు విసిరారు.

ముఖ్యమంత్రి నేటి సాయంత్రం పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ, అసమ్మతి వర్గీయులు కనిపిస్తున్న సవాలును స్వీకరించడానికి తాను సిద్ధంగా వున్నామని ఉద్ఘాటించారు. "నాకు పార్టీలో మెజారిటీ వున్నది. అభ్యర్థి నియామకానికి అవసరమైన అధికారాన్ని పార్టీ నుండి స్వీకరిస్తాను" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

అసమ్మతి వర్గీయులు చేసిన ప్రకటనను దృష్టికి తీసుకుంటూ ముఖ్యమంత్రి ఇలా అన్నారు: "నాకు తెలుసు. ఇవన్నీ ఒత్తిడి తీసుకువచ్చే ఎత్తుగడలు. అదంతా నాకు తెలుసు" తాము రేపు ఢిల్లీ వెడుతున్నందున, తమపై ఒత్తిడి ఎత్తుగడలు ప్రయోగించాలని అసమ్మతివర్గంవారు భావించివుంటారని ఆయన అన్నారు.

సభాపతి పదవికి అభ్యర్థిని ఎన్నిక చేయడంలో ఆంధ్రప్రదేశ్ ఎప్పుడినప్పటి నుంచి వివిధ వాయికులు నెలకొల్పిన సంప్రదాయాలనే తాము అనుసరిస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. తమకు ముందున్నవారు ఈ విషయమై ఎన్నడూ కూడా ఇక్కడ గమనార్హం.

పార్టీ అనుమతి తీసుకోలేదన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు అయినప్పటికీ పార్టీ నుంచి అనుమతి పొందడానికి సిద్ధంగా వున్నాను. ఈ సవాలు స్వీకరిస్తాను" అని శ్రీ వెంగళరావు తమ దృఢ సంకల్పాన్ని ప్రకటించారు.

అనంతరం ముఖ్యమంత్రి ఈ విషయమై 1969లో నాటి కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు చేసిన నిర్ణయం ప్రతిని తీసి చూపించారు. సభాపతి ఉప సభాపతి, లేదా శాసనమండలి అధ్యక్ష పదవి మున్నగువాటికి అభ్యర్థులను ఎన్నిక చేయడంలో "రహస్య ఓటింగ్" పద్ధతిలో పార్లమెంటరీ బోర్డు తన వ్యతిరేకత వ్యక్తంచేస్తూ అభ్యర్థులను నామినేట్ చేయడంలో నాయకునికి అధికారం దత్తం చేయాలని ఆ తీర్మానంలో స్పష్టం చేసింది.

ఈ నిర్ణయం ప్రకారం, అవసరం లేకపోయినప్పటికీ, పార్టీ అనుమతి తీసుకోవడానికి తానుసిద్ధంగావున్నానని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు

ముఖ్యమంత్రి ఢిల్లీలో వున్న సమయంలో, పార్టీలో ఇటీవల సంభవించిన పరిణామాలను, అసమ్మతి వర్గీయుల కార్యకలాపాలను కాంగ్రెసు అధ్యక్షునికి వివరించగలరని భావించరుదుతున్నది.

శ్రీ వెంగళరావుకు ముందు ముఖ్యమంత్రులుగా పనిచేసిన వారి హయాంలో, సభాపతి పదవికి అభ్యర్థి ఎన్నిక ఎన్నడూ పార్టీలో తీవ్రమైన సమస్యగా తలయెత్తలేదు. ఉదాహరణకు, కడిచిన సాధారణ ఎన్నికల అనంతరం, శ్రీ పి రంగారెడ్డిని సభాపతి పదవికి ఎన్నిక చేసినప్పుడు, శ్రీ కె. వి. పద్మనాభరావు ముఖ్యమంత్రిగా రాజభవన్‌లో పదవీ స్వీకారం చేయనున్న సమయంలో శ్రీ రంగారెడ్డికి ఆ నిర్ణయం తెలియజేయడం జరిగింది అని అభిజ్ఞవర్గాలవారు ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు.

అంతేకాక, పయ్యాడ రహమత్ అలీని ఉప సభాపతిగాను, శ్రీ నివర్తి వెంకట సుబ్బయ్యను కాసనమండలి అధ్యక్షునిగాను నియమించినపుడు పార్టీ నాయకుడుగా శ్రీ వెంగళరావుకు ఈ విషయంలోగల హక్కును ప్రశ్నించడం జరగకపోవడం

"అవినీతికి పాల్పడినమంత్రి అవినీతి నిర్మూలన ఉద్యమాన్ని తీసుకువస్తామనడం హాస్యాస్పదం" —శ్రీ వెంగళరావు

మెడికల్ సర్వీసులో కొత్త ఉద్యోగాల ఏర్పాటు

నూరు మంది డిప్యూటీ సివిల్ సర్జన్‌ల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 22— రాష్ట్ర ప్రభుత్వం వైద్య కళాశాల సివిల్ అసిస్టెంట్ సర్జన్‌లకు, సివిల్ సర్జన్‌లకు మధ్య కొత్త తరగతి ఉద్యోగాలను ఏర్పాటు చేయడానికి నేడు మంత్రివర్గం నిర్ణయించింది.

ఈ పదవులలో నియమితులయ్యేవారు డిప్యూటీ సివిల్ అసిస్టెంట్లుగా వ్యవహరిస్తారు వీరికి అదనంగా మొదటిరోజు వెయ్యి రూపాయలవరకు వేతనాలు వుంటాయి.

మంత్రివర్గ సమావేశం జరిగిన తర్వాత ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు ఈ విషయాన్ని పత్రికాప్రతినిధులకు తెలియజేశారు

మొట్టమొదటగా నూరు డిప్యూటీ సివిల్ సర్జన్‌ల పదవులను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

బోధనా సంస్థలలో ముఖ్యమైన హోదా పెంపు

బోధనా సంస్థలలో ముఖ్యమైన పదవుల హోదా పెంచడానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయం ప్రకారం మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్స్‌కు నిర్ణయించిన జీతం 2500 రూపాయలనుండి 1700 రూపాయలకు పెరుగుతుంది. ఏడు ప్రస్తుతం పొందుతున్న జీతాల స్కేల్ 700 రూపాయల నుంచి 1150 రూపాయల వరకు మాత్రమే వుంది.

భూమిశిస్తు, బుణాలబకాయిలు చెల్లింపులో రైతులకు కొన్ని ప్రత్యేక సదుపాయాలు

సహకార సంస్థల నుంచి తీసుకొనే అప్పులపై స్టాంపుడ్యూటీ మినహాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 22—రాష్ట్రంలో భూమిశిస్తును, అప్పు బకాయిలను చెల్లించడంలో రైతులకు కొన్ని ప్రత్యేక సదుపాయాలు కల్పించడానికి నేడు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం నిర్ణయించింది.

సహకార సంస్థలనుంచి తీసికొనబుణాలను మాత్రమే కాక దుర్బల వర్గాలకు కొత్త సౌకర్యాలు కల్పించాలనికూడా రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించింది.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు మంత్రి వర్గసమావేశం అనంతరం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, భూమిశిస్తు బకాయిలను మార్చి 31 వ తేదీలోగా చెల్లించిన పక్షంలో వడ్డీని రద్దు చేయగలరని తెలియజేశారు.

ఇదేవిధంగా అక్రమమైన సాగుబడి ఎన్నార్సీల విషయంలో కూడా కొన్ని రాయితీలు కల్పించడానికి నిశ్చయించినట్లు శ్రీ వెంగళరావు ప్రకటించారు ఆ ప్రత్యేక సదుపాయాలు ఇవి:

1. అసలు అయికట్టుకు నీటి సప్లయి చెయ్యనిచోటుల అక్రమంగా సాగుబడి చేసిన సందర్భంలో పెట్టిన అన్ని కేసులకు పెనాల్టీలు పూర్తిగా రద్దు అవుతాయి.

2. ఇతర కేసులలో పెనాల్టీలను మామూలు నీటి తీసివేత రేట్లకు మూడు రెట్లు మాత్రమే వుండేటట్టుగా తగ్గిస్తారు.

మార్చి 31 వ తేదీలోగా చెల్లింపులు జరిగి, నీటి వనరులకు భంగం కలిగించని కేసులలో మాత్రమే ఈ రాయితీలు వర్తిస్తాయి.

పేదలు ఇకనే మాదిరిగా రాయితీలు ఇస్తే ప్రభుత్వానికి దాదాపు 40 కోట్ల రూపాయల మేరకు బకాయిలు వసూలయ్యాయని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు చెప్పారు.

స్టాంపుడ్యూటీ మినహాయింపు

స్టాంపుడ్యూటీ మినహాయింపు గురించి వివరిస్తూ, సహకార సంస్థలనుంచి తీసికొన్న బుణాల విషయంలో మినహాయింపు ఎలిమితిని మార్చడానికి సంబంధించినంత వరకు అయిదువుంచి ఎనిమిదివరకు, పెట్టుకు సంబంధించినంతవరకు పదివుంచి ఎనిమిదివరకు పెంచడానికి నిర్ణయించినట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు

కమర్షియల్ బ్యాంకుల నుంచి తీసికొనే బుణాల విషయంలో స్టాంపు డ్యూటీ మినహాయింపు పరిమితి పెంచడానికి సంబంధించినంత వరకు ఎనిమిదివుంచి పదివరకు అయిదువుంచి ఎనిమిదివరకు, పెట్టుకు సంబంధించినంతవరకు పదివుంచి ఎనిమిదివరకు పెంచడానికి నిర్ణయించినట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు

కమర్షియల్ బ్యాంకులు నుంచి తీసికొనే బుణాల విషయంలో స్టాంపు డ్యూటీ మినహాయింపు పరిమితి ఒక రెండు వేలనుంచి ఎనిమిది రూపాయలకు హెచ్చించడానికి నిర్ణయించినట్టు అయన తెలియజేశారు.

సహకార సంస్థలమధ్య జరిగే లావాదేవీలను కూడా స్టాంపు డ్యూటీనుంచి మినహాయించడానికి నిశ్చయించినట్టు ముఖ్యమంత్రి తెలియజేశారు.

స్టాంపు డ్యూటీనుంచి మినహాయింపు పొందే వారికి రిజిస్ట్రేషన్ ఫీజు, ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్ ఫీజులనుంచి కూడా మినహాయింపు వర్తిస్తుంది.

సంగ్రహ వార్తలు

గ్రీస్ మాజీ ప్రెసిడెంట్‌కు జైలు శిక్ష

ఏథెన్సు, జనవరి 22—గ్రీసు మాజీ ప్రెసిడెంట్ జార్జియాడోపాలోస్‌కు 1967 లో తిరుగుబాటు ప్రయత్నం వహించిన నట్టుకు నాయకులకు విన్న కుట్ర నేరారోపణపై జైలుశిక్ష విధించారు.

సైప్రస్‌కు అమెరికా హెచ్చరిక

నికోసియా, జనవరి 22—ప్రస్తుతం జరుగుతున్న అమెరికా వ్యతిరేక అల్లర్లలో లేదు ఎంబసీలో ఏ ఒక్క ఉద్యోగి గాయపడినా వారిని మూసివేయగలమని సైప్రస్‌ను అమెరికా ప్రభుత్వం హెచ్చరించింది

గాంబియా—పోలెండు దౌత్య సంబంధాలు

వార్సా, జనవరి 22 — గాంబియా, పోలెండు దేశాలు రాయబార స్థాయిలో దౌత్య సంబంధాలను నెలకొల్పుకోవడానికి అంగీకరించినట్టు పోలిష్ వార్తాసంస్థ ప్రకటించింది.

బ్రిటన్‌లో రిఫరెండం

లండన్, జనవరి 22—యూరోపియన్ ఆర్థిక సంస్థలో బ్రిటన్ సంబంధాలపై రిఫరెండం ఎప్పుడు జరిగేదీ తాను గురువారం నాడు ప్రకటించగలనని బ్రిటిష్ ప్రధాని విల్సన్ నిన్న ఇక్కడ తెలిపారు.

హిందూమహా సముద్రంలో ఫ్రెంచి గస్తీ నౌక

పారిస్, జనవరి 22—హిందూమహాసముద్రంలో నాలుగు నెలలపాటు గస్తీ తిరగడానికి వచ్చేనెలలో ఉత్తరపేస్తుంది రెండు ఫ్రెంచి యుద్ధనౌకలు మొదటిసారిగా నిన్న ఇక్కడ ప్రకటించారు.

కడిచిన సంవత్సరంలో హిందూ మహాసముద్రానికి చెందిన నాలుగు నౌకలు స్థానంలో రాకెట్ల ప్రయోగానికి అవకాశాలున్న ఫ్రాన్స్ స్కాట్రిన్ ఎస్కార్ట్ నౌకలు మొదటిసారిగా ఆ ప్రకటనలో తెలియజేశారు

పోలిడోర్, అమెరికా నౌకల పంచలనం నానాటికి పెరుగుతున్న హిందూ మహాసముద్రంలో కడిచిన 18 నెలలనుంచి ఫ్రెంచి యుద్ధ నౌకలు కూడా పనిచేస్తున్నాయి.

ఈ రెండు యుద్ధ నౌకలు ట్రిస్టాన్‌నుంచి ప్రిన్సెస్‌లో బయలుదేరి డాకార్ (సెనెగల్) పోర్టు సెంటర్ (గాబన్)ల మీదుగా మార్చి మొదటి తేదీకి హిందూ మహాసముద్రంలో ప్రవేశించనున్నట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ రెండు నౌకలు హిందూ మహాసముద్రంలో జరిపే లక్ష్యాలకు ఫ్రాన్సు రక్షణ రంగానికి అమరుతున్నాయి.

హిందూ మహాసముద్ర ప్రాంతంలోని తన సైనిక స్థావరాన్ని డియోగోగార్సియాకు మలగాసీ ప్రభుత్వానికి అప్పగించినప్పటికీ హిందూ మహాసముద్రంలో ఫ్రాన్సు ప్రయోజనాలు లేకపోలేదు.

అయితే చేరి ఉన్నుల "నజ్రో"కాక 1967 నుంచి వుంది. దీనికి మిస్ట్రిల్‌కూడా అమర్చారు.

ఎల్. ఎ. సి. తన పాలసీదారులను నిర్లక్ష్యం చేస్తున్నదని ఇంసీయా ఇన్సూరెన్స్ సర్వీస్ వర్కర్స్ జాతీయ సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ డి. కె. ఫిలిప్ ఆరోపించినట్టు పోలీస్ వార్త.

అసెంబ్లీ స్పీకర్ పదవికి అసమ్మతివర్గం అభ్యర్థి

ఏడుగురు మాజీ మంత్రులతోసహా 65 మంది లెజిస్లేటర్ల ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 22— ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ పదవికి తాము ఒక అభ్యర్థిని పోటీ పెట్టనున్నట్టు 65మంది కాంగ్రెసు లెజిస్లేటర్లు—65 మంది ఎం. ఎల్. ఎలు, ఏడు మంది ఎం. ఎల్. సిలు—నేడు ప్రకటించారు.

ఈ 65 మంది లెజిస్లేటర్లు నేడు వ్రాసిన కలరికి విడుదలచేసిన సంయుక్త ప్రకటనలో అభ్యర్థిని నిర్ణయించడానికి లెజిస్లేచర్ పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగా తాము ఈ నిర్ణయం గైకొన్నట్టు పేర్కొన్నారు.

లెజిస్లేచర్ పార్టీ నియమనావళి 32వ నిబంధన ప్రకారం స్పీకర్ పదవికి పార్టీ అభ్యర్థిని నిర్ణయించవలసి వుంటుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. "స్పీకర్ పదవికి అభ్యర్థిని పార్టీ నిర్ణయించడం మోడి నుంచి వస్తున్న సంప్రదాయం" అని బాధపడ్డారు ఆ సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.

స్పీకర్ పదవికి నామినేషను దాఖలు చేయడానికి గడువు జనవరి 27 వ తేదీ సాయంత్రంతో ముగుస్తుందని అయితే లెజిస్లేచర్ పార్టీ సమావేశాన్ని అదేరోజు సాయంత్రం 5.00 గంటలకు ఏర్పాటుచేశారని, కనీసం ఈ సమావేశాన్ని జనవరి 26 వ తేదీనైనా ఏర్పాటుచేయవలసి వస్తుందని కూడా ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

దీనివల్ల స్పీకర్ పదవికి తమ అభ్యర్థిని నిర్ణయించుకోనే ప్రజాస్వామ్య బద్ధమైన హక్కులను లెజిస్లేటర్ పార్టీ కోల్పోయిందని ఆ ప్రకటనలో వారు ఆరోపించారు

ఈ సందర్భంలో స్పీకర్ పదవికి తాము ఒక అభ్యర్థిని నిర్ణయించి, ఆయన నామినేషన్ దాఖలు చేయవలసిందిగా కోరవలసి వచ్చినదని కూడా ఆ సంయుక్త ప్రకటనలో వ్యక్తపరచారు.

ఈ సంయుక్త ప్రకటనపై శ్రీ మదన్ మోహన్, శ్రీ మాణిక్ రావు, శ్రీ పి. వి. చౌదరి, శ్రీ సిద్దారెడ్డి గార్లతో సహా ఏడుగురు మాజీ మంత్రులు సంతకాలు చేశారు.

ఈ వ్రతికా ప్రకటనను రెండు అసమ్మతి వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి, శ్రీ డి. గోవింద సింగ్‌ల ఎత్తుకువారికి అందచేశారు.

యు. ఎన్. ఐ. వార్తా సంస్థ ఇంకా ఇలా తెలియజేస్తున్నది:

ఈ సంయుక్త ప్రకటనపై సంతకాలు చేసిన 65 మందిలో ఈ క్రింద ప్రముఖులు వున్నారు: శ్రీయుతులు ఎం. మాణిక్‌రావు ఎం మదన్ మోహన్, రామచంద్రరావు కల్యాణి, సిద్దారెడ్డి పి.వి చౌదరి, ఆర్. రాజగోపాలరెడ్డి పదే రాజేశ్వరరావు (మాజీ మంత్రులు) ఇ. అయ్యపురెడ్డి పి. దర్మారెడ్డి, ఎం తులసీదాస్ (కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ మాజీ కార్యదర్శి) ఎస్. జైపాల్ రెడ్డి (ఎ. సి పి. మాజీ కార్యదర్శి) టి. గోవిందసింగ్.

ముఖ్యమంత్రి నేడే ఢిల్లీ పయనం

రాష్ట్ర అయిదవ ప్రణాళిక గురించి ప్లానింగ్ కమిషన్‌తో చర్చలు జరపడానికి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు రేపు ఢిల్లీ వెడుతున్నారు.

ఆయన ఢిల్లీలో వుండగా రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ పదవికి అభ్యర్థి గురించి అధ్యాన వర్గంతో చర్చలు జరుపుతారు. ఈ సందర్భంలో అయన ప్రధానమంత్రి కాంగ్రెసు అధ్యక్షురాలు, ఇతర నాయకులతో సంప్రతిస్తారు.

ఇరాక్ నుంచి ఇండియాకు క్రూడ్ ఆయిల్ సరఫరా

అద్యతన భావిలో పెరిగే అవకాశాలు లేవట

న్యూఢిల్లీ, జనవరి 22— అద్యతన భావిలో ఇండియాకు క్రూడ్ సరఫరాను ఇరాక్ పెంచే అవకాశాలు లేనట్టు తెలుస్తున్నది ప్రస్తుతం ఇరవదివేలకు క్రూడ్ సరఫరా చేస్తున్న దేశాలలో ఇరాక్ ప్రధానమైన దేశం.

క్రూడ్ సరఫరా పెంచే అవకాశాలు లేనట్లు ఇరాక్ సమాచారశాఖ మంత్రి తారిక్ అజీజ్ బాగ్దాద్‌లో భారతీయ పత్రికా విలేకరులకు ఇచ్చిన ఇంటర్వ్యూలో స్పష్టంగా సూచించారు. ఈ విలేకరులు ప్రధాని ఇరాక్ పర్యటన సందర్భంగా ఆమె పెంచ చెప్పారు.

ప్రపంచంలోకెల్లా ఇరాక్ క్రూడ్ పనరులు చాలా పెద్దవి అయినప్పటికీ. క్రూడ్ ఉత్పత్తి విషయంలో తమదేశం ఎదవ స్థానంలో వుందున్నదని అజీజ్ వివరించారు.

"కొన్ని దేశాలు ఎన్నో మాదిరిగా, మేము పెట్రోలుపై వసూలుచేసిన డబ్బును పరిశోధనలో లాభాలపై మరుపు పెట్టడం లేదు. ప్రతివారికు, ప్రతిపాయింటు మేము మా ధరాన్ని పారిశ్రామికవర్గం చేయడానికి చెప్పింద గోపుతున్నాం" అని ఆయన చెప్పారు.

"మా దేశం పారిశ్రామికరణను క్రూడ్ ఉత్పత్తిని పూర్తిగా పెంచుతాము. పరిశోధనలు, పరిమితి దీని ప్రధానంగా పుంచుకొని చేస్తాయి" అని ఆయనఅన్నారు.

ఇండియావంటి పేద మాన దేశాలు పెట్రోలు ధరల పెంపువల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులన్నిటినీ కొంత సహాయాన్ని అందచేయడానికి తమ ప్రభుత్వం పెట్రోలు అదాయంలో ఎదిగోలం కేటాయించడానికి నిర్ణయించిందని ఆయన తెలిపారు.

కొద్దిమాసాల క్రితం ఇరాన్ చక్రవర్తి తిరిపిన ఇండియా పర్యటన తమదేశంలో కొన్ని అనుమానాలకు తావిచ్చిందన్న అభిప్రాయాన్ని ఆయన విలేకరులకు వ్యక్తం చేశారు.

"బీహార్ ఉద్యమం ఫాసిస్టు ఉద్యమం: ప్రధాని పునరుద్ఘాటన

బొంబాయి, జనవరి 22— దేశంలోని ఏ సమస్యకు పరిష్కారాన్ని మహారాష్ట్ర దిశలో జయప్రకాశ్ నారాయణ్ నాయకత్వంలో ఉద్యమం కొనసాగుతుందని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి పేర్కొన్నారు.

"ఇల్లస్ట్రేటెడ్ వీక్లీ ఆఫ్ ఇండియా" సంపాదకులు శ్రీ ఖుష్వంత్ సింగ్‌కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో, శ్రీ జయప్రకాశ్ ఉద్యమం ఫాసిస్టు ఉద్యమమని, ఆయనను సమర్థించేవాళ్ళు లంచగొండి ప్రజలని ప్రధాని అభివర్ణించారు.

"ఆ ఉద్యమాన్ని విరోధించడానికి మేము పెద్ద ప్రయత్నాలు చేయలేదు. మేము సహకారాన్ని కోరడం లేదు. అయనను అరెస్టుచేసి వుండేవారము" అని ఆమె ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

తాను ఈ ఉద్యమాన్ని ఫాసిస్టుల ఉద్యమంగా ఎందుకు పరిగణించవలసి వచ్చిందో వివరిస్తూ శ్రీమతి గాంధి, కట్టుబడ్డంగా ఎన్నికైన మెజారిటీ ప్రభుత్వాన్ని అ ఉద్యమంలో, బలవంతంగా పెట్టడానికి ప్రయత్నిస్తున్నారు. ప్రజలు ప్రయత్నిస్తున్నారు చెప్పారు. "తమ హక్కులను గురించి, ప్రజాప్రయోజనాలను గురించి బాగా విశ్వసించిన కొద్దిమంది ప్రజలు, కొన్ని వర్గాలు చెందినట్టివి ఫాసిస్టు ఉద్యమం. వారికి తాము కొరుకొంటున్నదేమిటో బాగా తెలుసు. అందుకే దానిని బాధించడానికి కష్టపడుతున్నారు. ప్రజలను ఆకర్షించడానికి ఎలువంటి వివరం ఉపయోగించడానికైనా వారు సిద్ధమే. ప్రస్తుతం కొన్ని వర్గాలు చేస్తున్నవని ఇదే" అని ఆమె అన్నారు.

ఉద్యమంలో పున్న లంచగొండి మద్దతుదారులను గురించి ఆమె ఇలా అన్నారు:

"జయప్రకాశ్ ఉద్యమాన్ని సమర్థిస్తున్న వారిలో అవినీతికి లంచగొండితనానికి పేరు పడ్డవారు వుండటం అన్నదే ఆశ్చర్యం కలిగిస్తున్నది. ఉద్యమాన్ని ఇది అవినీతి మయం చేస్తుందని నేను చెప్పడంలేదు. అవినీతిని, లంచగొండితనాన్ని ఎదుర్కొనదలచినవారు అటువంటి వ్యక్తుల సహాయాన్ని తిరస్కరించాలని నేను కోరుకుంటాను. మరి అవినీతికి వ్యతిరేకంగా పోరాడుకున్నప్పుడు, మీరు అవినీతిపరుల సాంగత్యంలో వుండరాదు."

పత్రికేతరులైన శ్రీ ఎల్. ఎన్. మిశ్రాపై ప్రతిపక్షాలు తమ దృష్టికి కేంద్రీకరించడం రాజకీయ ఉద్దేశాలతో పూనుకొని వున్నాయని ఆమె అన్నారు.

దేశ ఆర్థిక పరిస్థితిపై మాట్లాడుతూ, "ఇంధన ప్రత్యామ్నాయ ప్రయత్నాలపై పరిష్కారంగా మనం ప్రత్యేకశ్రద్ధ సమస్యను పరిష్కరించగలుగుతున్నాము" అని ప్రధాని చెప్పారు.

ఉన్నతస్థాయి అయితే తప్ప ఉద్యమం చేసే చర్యలకు దిగగూడదు అని భావించారు. "ఇటువంటి దౌర్బల్యాలను నిర్వహించగల విధంగా మనం స్థోమత సంపాదించుకొనలేదని తెలిసివచ్చింది. ప్రభుత్వం ఉత్పత్తిని, పంపిణీని చేపట్టి, సరైన రీతిలో నిర్వహించగలదని ప్రకటనలో ప్రైవేటు రంగంపై కంటే అధికంగా పంపిణీ మెరుగుపడుతుంది. ఔషధాల పరిశ్రమను కాని, ఏ ఇతర పరిశ్రమను కాని జాతీయంచేసే విషయంలో సూత్రప్రాయంగా నా అభ్యంతరం ఏమీ వుండదు. అయితే, వాటిని పక్రమంగా, మంచి గా అదుపుచేయగలమన్న విశ్వాసాన్ని మనం పొందివుండాలి" అని చెప్పారు.

ప్రతిపక్షాలతో చర్చలు

ప్రతిపక్షాలతో ఉన్నతి పెరగంగా మారుతున్నందువల్ల, వాటితో చర్చలు కష్టసాధ్యంగా తయారయ్యాయని ప్రధాని శ్రీమతి గాంధి పేర్కొన్నారు.

"కడచిన ఒకటిన్నర సంవత్సరాలలో మేము ప్రతిపక్షాలతో చాలా తక్కువ సార్లు చర్చలు జరిపాము. ఏ విషయం గురించి చర్చించినా, సంప్రతింపుల పెరగాలి ముగియడమే ఇందుకు కారణం" అని ఆమె అన్నారు.

"ప్రతి విషయంలో ప్రయోజనకరమైన చర్చలు జరపడం ఇప్పుడు దుర్లభంగా అయింది లోగడ ఏవన్న ముఖ్యమైన అంశంవుంటే దానిని గురించి ప్రతిపక్షాలతో చర్చించేవారం. ప్రతిపక్ష నాయకులను కలుసుకుంటే వారు చాలా సహేతుకంగా మాట్లాడేవారు. అదే అందరూ కలసి వస్తే... మంచిది" అని ఆమె అర్థోక్తిగా అన్నారు.

అమెరికా అధ్యక్ష ఎన్నికల విధానం మన దేశంలో బాగా పని చేస్తుందా అని ప్రశ్నించగా ఆమె ఇలా జవాబు చెప్పారు

"అలా అయితే నాకింకా ఎక్కువ అధికారాలు సంక్రమిస్తాయి ప్రతిపక్షాలకు ఇది ఇష్టం వుండదు ప్రపంచంలో కెల్లా ఎక్కువ అధికారాలు కల్గిన శ్రీ అని అర్థ లిస్తులు నన్ను అభివర్ణిస్తున్నారు మంచిదే. కాని, ప్రధానిగా నాకు ఆ అధికారాలన్నీ వున్నాయనడం మాత్రం వాస్తవం కాదు"

భుట్టోకు ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీ డిగ్రీ

ఆక్స్‌ఫర్డ్, జనవరి 22— పాకిస్తాన్ ప్రధానికి గౌరవ డిగ్రీ ప్రదానం చేయాలా వద్దా అనే విషయమై ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీ తన నిర్ణయాన్ని వాయిదా వేసుకున్నది. ఆ యూనివర్శిటికి చెందిన ఇంగ్లాండ్ సొసైటీ ఇందుకునిరసన తెలపడంతో యూనివర్శిటీ తన నిర్ణయాన్ని వాయిదా వేసుకొనవలసి వచ్చింది.

"అమ్మ"కు ఆత్మీయ నివాళి

ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో ఆదివారం సంస్మరణ సభ

"అమ్మ" అనగానే మనకు గుర్తుకు వచ్చేది ఆమె ఆప్యాయత, ఆదరణ, ఆత్మీయత. ఆ "అమ్మ" ఆప్యాయతకు, ఆదరణకు, ఆత్మీయతకు ప్రతీక

1975 జనవరి 23 గురువారం	1975 జనవరి 24 శుక్రవారం
శ్రీ ఆనంద నామ సంవత్సర [illegible] శుక్ల పక్షం: తిథి: [illegible] నక్షత్రం: రా॥ 10-[illegible] నుంచి 12-15 వరకు	శ్రీ ఆనంద నామ సంవత్సర పుష్యమాసం. ధాన్యాది: రా॥ 2-28 రాహుకాలం: ఉ॥ 9-37 నుంచి 11-03 వర్జ్యం: మ॥ 12-05 నుంచి 1-38 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

శ్రీ దేశాయికి వీడ్కోలు

ముఖ్యమంత్రి నాయకత్వాన మంత్రివర్గం గవర్నరుకు విడుల నిర్వహణలో సలహా లిస్తుందని రాజ్యాంగం నిర్వచిస్తున్నది. కాని, ఆచరణలో జరిగేది ఇందుకు వ్యతిరేకం. గవర్నరే మంత్రివర్గానికి సలహా లిస్తాడు. రాజ్యాంగ రీత్యా గవర్నరుది పాలనపరకు సలహాదారు పాత్ర మాత్రమే.

ఇంతమాత్రాన గవర్నరు పదవి కేవలం అలంకారప్రాయమని అనుకోరాదు. ఆయన తన విచక్షణాధికారాలను బట్టి — ముఖ్యంగా రాజకీయ సంక్షోభాలు తలఎత్తినప్పుడు — గవర్నరు రాష్ట్ర రాజకీయాలలో కీలకపాత్ర వహిస్తాడు. ఇంతేకాదు. బయటికి పొక్కనపు కనుక ఆయన తన మంత్రివర్గానికి ఏమి సలహా లిస్తాడో ప్రజలకు తెలియదుగాని, పరిపాలనపై, విధానాలపై ఆయన ప్రభావాన్ని తక్కువ అంచనా వేయడానికి వీలులేదు.

రాజ్యాంగ రీత్యా తనకు సంక్రమించిన విధులను, బాధ్యతలను అందరు 'బాగానే' విధంగా ఏడేళ్ల పాటు సమర్థంగా నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ ఖండూభాయ్ దేశాయ్ వచ్చే శనివారంతో పదవినుంచి విరమించనున్నారు. తెలుగు ప్రజలు ఆయనకు కృతజ్ఞతాపూర్వకమైన వీడ్కోలు చెబుతున్నారు

కడచిన ఏడేళ్ళలో శ్రీ దేశాయ్ పెక్కు సంక్షోభాల మధ్య గవర్నరుగా పనిచేశారు. వీటిలో ముఖ్యమైనవి రాష్ట్ర విభజన కోరుతూ జరిగిన రెండు ఆందోళనలు. రాష్ట్రపతిపాలన కాలంలో సలహాదారుగా శ్రీ సరీన్ పేరే తరచుగా వినబడినప్పటికి పరిపాలన నిర్వహణలో, శాంతిభద్రతల విషయంలో, రాజకీయరంగా సాధారణ పరిస్థితులు ఏర్పడేటట్టు చేయడంలో శ్రీ దేశాయ్ పాత్ర తక్కువది కాదు. ఇతర సమయాలలోనైనా ఆయనపాత్ర తక్కువది కాదు.

మొన్న హైదరాబాదులో తనకు రాష్ట్ర ప్రభుత్వం వీడ్కోలిస్తున్న సందర్భంలో ఆయన వెలిబుచ్చిన అభిప్రాయాలను బట్టి శ్రీ దేశాయ్ తెరవెనుక నుంచి ఎట్టి సలహా లిచ్చివుంటారో ఊహించవచ్చు. ఒక ముఖ్యమైన సలహా పరిశ్రమీకరణకు సంబంధించి నదే. రాష్ట్రానికి ఎన్ని పరిశ్రమలు వచ్చినా, హైదరాబాదు, విశాఖపట్నం పరిసరాలమధ్యనే నెలకొంటున్నాయి మిగిలిన ప్రాంతాల సంగతి ఏమిటని శ్రీ దేశాయ్ ప్రశ్నిస్తున్నారు. ప్రతి జిల్లాకు కనీసం ఒక పెద్ద పరిశ్రమ వుండాలని ఆయన సూచిస్తున్నారు.

ప్రభుత్వానికి కటువుగా వినిపించినా శ్రీ దేశాయ్ మరొక సలహా ఇచ్చారు. రాష్ట్ర శాసనసభలో ప్రతిపక్షాల బలం చాలా తక్కువగా వున్నందుకు విచారాన్ని ధ్వనిస్తూ, ప్రభుత్వం ప్రతిపక్షాల అభిప్రాయాలను మన్నిస్తూ వుండాలని ఆయన హితవు చెప్పారు. ప్రభుత్వాలు తమ మెజారిటీ బలాన్ని చూపుకొని, ప్రతిపక్షాల అభిప్రాయాలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ పోవడం మనదేశంలో రాజకీయమైన నిరాశానిస్పృహలకు, ఆందోళనోద్యమాలకు ఒక ముఖ్యకారణ మనడంలో సందేహం లేదు.

తెలుగువారిని గురించి ఆయన వ్యక్తం చేసిన అభిప్రాయం కొత్తదేమీ కాదుగాని, ఇటీవలి ఆందోళనల అనుభవం తర్వాత తప్పక మననం చేసుకోదగింది. తెలుగువారు ఆవేశపరులని అభిప్రాయపడుతూ, తమ ఆవేశాన్ని వారు సరైన దారికి మళ్లించాలని శ్రీ దేశాయ్ హితోక్తి పలికారు నిజమే. తెలుగువారికి ఆవేశఫలాలు ఎక్కువ. ఆవేశం చెడ్డదని కాదు. దాన్ని నిర్మాణాత్మకమైన మార్గాలకు మళ్లించినప్పుడే అది సఫలమవుతుంది. అట్టి ఆవేశం తీవ్రత శ్వేతత్వగా వస్తువులో అంత చప్పగా చల్లారిపోయే గుణం కలిగినట్టిది. అప్రియమైనా, సత్యాన్ని మనం గుర్తించక తప్పదు.

దేశ రాజకీయాలలో శ్రీ దేశాయ్ ముఖ్య పాత్రధారులలో ఒకరు కాకపోయినా తన దృష్టిని ప్రధానంగా కార్మికవర్గ సంఘటనపైనే కేంద్రీకరించడం ఇందు కు కారణం. స్వాతంత్ర్య సిద్ధికి చాలాముందునుంచి ఆయన గాంధేయ సిద్ధాంతాలను కార్మికరంగానికి వర్తింపజేయడంలో కృషి చేశారు. ఐ.ఎన్.టి.యు.సి. స్థాపకులలో ఆయన ఒకరు. నాలుగైదేళ్ళు దానికి అధ్యక్షుడుగా పనిచేశారు. కేంద్రంలో కార్మిక మంత్రిగానే కాక, ఆ తర్వాత సయితం పెక్కు సందర్భాలలో ఆయన కార్మిక సమస్యల పరిష్కార కృషిలో ముఖ్యపాత్ర నిర్వహించారు. "కాంగ్రెస్‌కు గాంధీజీ ఎటువంటివాడో కార్మికోద్యమానికి శ్రీ ఖండూభాయ్ అటువంటివా"డని కీర్తిశేషుడు శ్రీ హరిహరనాథశాస్త్రి ఒకసారి పేర్కొన్నది ఇందుకే.

నేడు ఆయనకు వీడ్కోలు చెబుతున్నా, ఆయన రాష్ట్ర చరిత్రలో ఒక సున్నితమైన ఘట్టంలో గవర్నరుగా వ్యవహరించిన శ్రీ దేశాయ్‌ని తెలుగువారు మరచిపోలేరు.

'ప్రజల ముందు నిలబడే ధైర్యం కాంగ్రెస్‌కు లేదు'

బొంబాయి సభలో శ్రీ జయప్రకాశ్ ఉద్ఘాటన

బొంబాయి, జనవరి 22— బీహార్‌లో ప్రజా ఉద్యమానికి వ్యతిరేకమైన చర్యలు నిర్వహించడానికి కాంగ్రెస్‌పార్టీ సి.పి.ఐ.కి 40 లక్షల రూపాయలు చెల్లించిందని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఆరోపించారు.

ఉత్తర బొంబాయిలోని కుర్లాలో జరిగిన బహిరంగసభలో ఆయన ఉపన్యసిస్తూ, కాంగ్రెస్ ప్రజల ఎదుటికి రాలేక సి.పి.ఐ. వెనుక దాక్కుంటుందన్నదని అన్నారు. బీహార్‌లో ఉద్యమానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ 60 లక్షలు ఖర్చుపెట్టిందని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని విచ్ఛిన్నం చేయడానికి ప్రధాని అనుచితమైన మార్గాలను చేపడుతున్నారని శ్రీ నారాయణ్ విమర్శించారు.

బీహార్ ఉద్యమం దేశవ్యాప్తంగా విస్తరించకుండా ఎవరూ అవకాశాలివ్వ శ్రీ నారాయణ్ అన్నప్పుడు వేలాదిమంది ప్రజలు హర్షధ్వానాలు చేశారు. తమ ఉద్యమం అసెంబ్లీ రద్దు కోర్కెతో ఆగదని, దేశవ్యాప్తంగా సాంఘిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో సంపూర్ణ విప్లవానికి రూపం తీసుకుంటుందని ఆయన అన్నారు. బీహార్‌లో ఉద్యమం ప్రారంభం కాకపోయి వుట్లయితే దేశమంతా అరాజకం నెలకొని వుండేదన్నారు.

పారిశ్రామిక సంస్థలలో అవినీతి నిర్మూలనకు కార్మికులు పాత్ర ఎంతో వుందన్నారు. త్యాగాలుచేయకుండా ఏమీ సాధించలేమని, తనకు సంపూర్ణ విప్లవ సాధనకు దేవునికైనా సిద్ధంగావుండాలని శ్రీ జయప్రకాశ్ విజ్ఞప్తి చేశారు.

బీహార్ ఎన్నికలలో జన సంఘర్ష్ సమితి పోటీ

బీహార్‌లో ఇప్పుడు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్‌కుగాని, సి.పి.ఐ.కి గాని ఒక్క సీటు రాదని ఆయన అన్నారు. మధ్యతరగతి వర్గాల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ పార్టీయేతర ప్రాతిపదికపై బీహార్‌లో వచ్చే ఎన్నికలలో జనసంఘర్ష్ సహాయక సమితి స్వతంత్ర సంఘర్ష్ సమితి పోటీ చేయగలదని ఆయన చెప్పారు. అవినీతిలేని నూతన సమాజంకోసం ప్రజాశక్తి, రాజకీయ శక్తి, యువజన శక్తి కలిసి కృషి చేయగలవన్నారు.

తన ఉద్యమానికి మెజారిటీ ప్రజల మద్దతు లేదన్న ఆరోపణను ఆయన ప్రస్తావిస్తూ, ప్రజాభిప్రాయ సేకరణ జరపవలసిందిగా ఆయన ప్రధానిలో విజ్ఞప్తి చేశారని అన్నారు. కాంగ్రెస్, సి.పి.ఐ. కి బీహార్‌లో [illegible] ఓట్లు కూడా రావన్నారు.

మహారాష్ట్రలో ఉద్యమం

రాష్ట్రంలో ప్రజావ్యతిరేకం కావాలని ప్రజలు కోరుకుంటే దానిని వారే నిర్ణయించుకుని ప్రారంభించాలని ఆయన సూచించారు దీనికోసం కార్యక్రమాన్ని రూపొందించవలసిందిగా ఆయన సలహా ఇచ్చారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమానికి పెజెంట్స్ వర్కర్స్‌పార్టీ, మార్క్సిస్టు పార్టీ రాష్ట్రాలు మద్దతు ఇచ్చే అవకాశాలున్నప్పటికీ ఆయన పార్టీల ప్రతినిధులు విన్న, శ్రీ వారాయణ్ తో. బీహార్ పరిస్థితి గురించి చర్చించారు.

ఉద్యమకారుల్లో తమ పైభరిని ఇంకా పెంచుకుంటున్నప్పటికీ, మహారాష్ట్రలో వున్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా ఆ ఉద్యమాన్ని సమర్థించడంలో జాప్యం లేదని మార్క్సిస్టు పార్టీ ప్రతినిధి ఒకరు అన్నారు.

ఇండియాలో [illegible] విప్లవం గురించి శ్రీ జయప్రకాశ్ [illegible] న మార్క్సిస్టు పార్టీ, సి.పి.ఐ. కార్యకర్తల మధ్య [illegible] వివరించారు.

ఇండియాకు అణు సామగ్రి ఎగుమతి నిలిపివేత

కెనడా ప్రభుత్వం చర్య

అట్టావా, జనవరి 22— ఇండియాకు అణుసామగ్రిని ఎగుమతి చేసే నిర్మాణాన్ని కెనడా ప్రభుత్వం రద్దుచేసినట్టు పరిశీలకులు. [illegible] ఒకరు మొన్న ఇక్కడి [illegible] సర్ పరిశోధకసంస్థ [illegible] అణుపరీక్షలు [illegible] కాలంలో [illegible] అణుసామగ్రిని ఇండియాకు [illegible] మంత్రి [illegible] కెనడా నిలిపివేసింది. [illegible] ఇప్పుడు తీసుకున్న చర్య కేవలం లాంఛనమైనదని ఆయన అన్నారు.

హెవీవాటర్ ప్లాంట్‌లో ఉపయోగించే 15 లక్షల డాలర్ల విలువైన కంప్రెస్సర్లు రద్దయిన పట్టికలో వున్నాయి.

అణుసామగ్రి ఎగుమతుల ఇండియాకు ఇవ్వరాదని కెనడా ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

యోగి వేమన 563 వ జయంతి

పాస్తి, జనవరి 22— ప్రముఖ తెలుగు కవి యోగి వేమన 563 వ జయంత్యుత్సవాన్ని మొన్న ఇక్కడి జరిపారు. వ్యవసాయ కార్మికుల సంఘటనపైనే కేంద్రీకరించడం ఇందు ప్రధాన కారణం. స్వాతంత్ర్య సిద్ధికి చాలాముందునుంచి ఆయన గాంధేయ సిద్ధాంతాలను కార్మికరంగానికి వర్తింపజేయడంలో కృషి చేశారు. ఐ.ఎన్.టి.యు.సి. స్థాపకులలో ఆయన ఒకరు. నాలుగైదేళ్ళు దానికి అధ్యక్షుడుగా పనిచేశారు. కేంద్రంలో కార్మిక మంత్రిగానే కాక, ఆ తర్వాత సయితం పెక్కు సందర్భాలలో ఆయన కార్మిక సమస్యల పరిష్కార కృషిలో ముఖ్యపాత్ర నిర్వహించారు. "కాంగ్రెస్‌కు గాంధీజీ ఎటువంటివాడో కార్మికోద్యమానికి శ్రీ ఖండూభాయ్ అటువంటివా"డని కీర్తిశేషుడు శ్రీ హరిహరనాథశాస్త్రి ఒకసారి పేర్కొన్నది ఇందుకే.

నేడు ఆయనకు వీడ్కోలు చెబుతున్నా, ఆయన రాష్ట్ర చరిత్రలో ఒక సున్నితమైన ఘట్టంలో గవర్నరుగా వ్యవహరించిన శ్రీ దేశాయ్‌ని తెలుగువారు మరచిపోలేరు.

విశ్వ హిందీ సమ్మేళనం— కొన్ని విశేషాలు

ఐక్యరాజ్యసమితిలో హిందీ భాషకు ప్రాధాన్యత కల్పించి, అంతర్జాతీయ భాషగా గుర్తింపు కల్పించాలనే లక్ష్యంతో, ఈ నెల 10 వ తేదీ నుంచి అయిదు రోజుల పాటు నాగపూర్ పట్టణంలో "విశ్వహిందీ సమ్మేళనం" జరిగింది.

సమ్మేళనంలో దేశం నలుమూలల నుంచి మూడువేల మంది ప్రతినిధులుగాను, పరిశీలకులుగాను పాల్గొన్నారు. అమెరికా, రష్యా, మారిషస్, ఫిజి, స్విట్జర్లాండ్, ఆలియు జ్మనీలు, ఫ్రాన్సు, ట్రినిడాడ్, ఆఫ్రికా, బెల్జియం, మొరిషస్, దక్షిణ అమెరికా, బంగ్లాదేశ్, శ్రీలంక మొదలైన 36 దేశాల నుంచి 80 మంది ప్రతినిధులు వచ్చారు. అంతర్జాతీయ భాషగా హిందీకి వున్న శక్తి సామర్థ్యాలు, విశ్వహిందీవలన కలిగే ప్రయోజనాలు, స్వదేశ విదేశాలలో హిందీ ప్రచారానికి అనుసరించవలసిన పద్ధతులు, తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చలు జరిపారు.

సమ్మేళనంలో పాల్గొన్న విదేశీ ప్రతినిధులు తమతమ దేశాలలో హిందీ భాషపై జరుగుతున్న అధ్యయనం, పరిశోధనలు చేస్తున్న వివిధ స్వతంత్రమైన హిందీ భాషలో పనిచేస్తున్నప్పుడు హిందీ మాతృభాషగా కలిగిన వారికి ను, హిందీ భాషేతరులకు హిందీ ఎట్లా వున్న అభిప్రాయాలను - విశాల దృక్పథంతోను, సమ్యక్ దృష్టితోను అవగాహన చేసుకొనే అవకాశం కలిగింది.

తూర్పుజర్మనీ నుంచి వచ్చిన డాక్టర్ హెల్మెట్ నెస్సెల్ హిందీ వ్యాకరణంపై రాయడం చేస్తున్న ప్రత్యేక పరిశోధనలను, గత 40 సంవత్సరాలుగా ఇక్కడ నివాసం వున్నారుకొని, రాంచీలోని సెయింట్ జేవియర్ కళాశాలలో హిందీ సంస్కృత పీఠానికి అధ్యక్షుడైన బెల్జియం దేశస్థుడు డాక్టర్ కామిల్ బుల్కే తులసీదాసు రామాయణంపై జరిపిన కృషిని వివరించినప్పుడు సంతోషాశ్చర్యాలు కలిగాయి.

ఇండియన్ బెల్జియన్ కృషి

డాక్టర్ బుల్కేను సమ్మేళనం కార్యకర్తలు బెల్జియం దేశస్థుడుగానే పరిగణించడంవల్ల అడుగుకు అధికారాలు కలిగింది. "గత 40సం వత్సరాలుగా భారతదేశంలో వుంటున్నాను. నన్ను భారతీయుడుగా గుర్తించండి. మాతృభాష బెల్జియంకన్నా, హిందీ నాకు అతి కంగాదగ్గర. తులసీరామాయణం నా నరనరాలలో ఇమిడిపోయింది" అని ఆయన పదే పదే విజ్ఞప్తిచేశారు. అయినా, వాస్తవానికి, ఆయన ప్రధానవక్తగా, ఒక భారతీయుడు ప్రతినిధిలిచి ఆయనే స్వయంగా బెల్జియం దేశస్థుడను కాను. భారతీయుణ్ణి అని చెప్పుకుంటున్నా. వివరించుకోండి అని ఆవేశంగా అన్నారు.

సోవియట్ రష్యా ప్రతినిధి డాక్టర్ ఇ.పి. చెర్నోసేవ్. అమెరికా ప్రతినిధి కుమారి కరీన్ స్కోమర్. ఎస్తోనియా జర్మనీ ప్రతినిధి డాక్టర్ లీడర్‌బుష్ మొదలైన వారు తమ తమ దేశాలలో హిందీ [illegible] తమ తమ భాషలలో అనువాదం చేయడంలో జరుగుతున్న తీరును వివరించారు.

వాగ్నూర్ విశ్వవిద్యాలయం సువిశాలమైన ఆవరణలో సమ్మేళనానికై వేసిన పెండాల్‌లో సుమారు 10 వేల మంది అతిథులు హాజరై దర్శనను ఆసక్తితో వినిపించారు. అవగాహన చేసుకున్నారు [అవరణలో మధ్యగా గాంధీజీ కాంస్య విగ్రహాన్ని నెలకొల్పారు. దానిని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ఆవిష్కరించారు]

సమ్మేళనంలో హిందీ రచయితలు, పండితులు, కవులు, హిందీ భాషతో సంబంధం వున్న ప్రముఖ్యవ్యక్తులు, వ్యవస్థల హిందీ సంస్థలలో పనిచేస్తున్న కార్యకర్తలు, ప్రచారకులు, హిందీని బోధిస్తున్న ఉపాధ్యాయులు, హిందీ మాతృభాషగా గలవారితో పాటు హిందీ భాషేతరులు అత్యుత్సాహంగా పాల్గొన్నారు

ప్రపంచ జనాభాలో చీనీ, ఇంగ్లీషు భాషలు తరువాతి స్థానం ఆక్రమిస్తున్న హిందీ భాషను ఐక్యరాజ్య సమితిలో అధికార భాషగా పరిగణన జరిగితే పోవడం గర్హనీయంగా దేశ, విదేశ ప్రతినిధులు పేర్కొన్నారు.

సమితిలో హిందీ భాషను పుంజుకోవలసిన స్థానం లేకపోవడంవల్ల ఆ భాషను అభ్యర్థికంగా భావించే ప్రజలకు, వారి సమస్యలకు సరైన స్థానం లేకపోయినట్లే అయిందన్న అభిప్రాయం వారిలో కలిగింది.

భారతదేశపు జనాభాలో సగంకన్నా ఎక్కువ మందికి తెలిసిన హిందీ భాషను విదేశ రాష్ట్రాల మధ్య సందర్భ భాషగా చిత్రపట్టులో అమలుజరపకపోవడంవల్ల భాషా వివాదాలకు తావు ఏర్పడింది. దేశంలో కేవలం రెండు శాతం జనాభాకు తెలిసిన ఇంగ్లీషును ప్రభుత్వ కార్యకలాపాలలో వినియోగించడం ప్రజాస్వామ్య లక్షణం కాదన్న అభిప్రాయం కూడా సమ్మేళనంలో వ్యక్తం అయింది.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ సమ్మేళనం ప్రారంభిస్తూ చేసిన ఉపన్యాసం భాషా దురభిమానులు, ముఖ్యంగా హిందీ మాతృభాషగా గలవారు గమనించి దగింది.

హిందీ ఎవరి సొత్తనీ బలవంతంగా దుర్వినియోగం జరుగుతుందనీ, ప్రజాస్వామ్య సిద్ధాంతం కొనసాగవలసిందే అని ఆమె పేర్కొన్నారు. కాని, దేశానికి ఒక ప్రధానభాష వుండి తీరవలసిందే ఈ సందర్భంగా హిందీ ప్రాముఖ్యతను త్రోసిపుచ్చలేమని అన్నారు. హిందీ భాషాభివృద్ధి రాజకీయ కారణాలకు సాధ్యంకాదు ప్రజాస్వామ్యానే అభివృద్ధి చెందాలి. హిందీ భాషేతరులకు సౌకర్యాలు చెయ్యాలి. ప్రాంతీయ భాషలలోని శబ్ద కోశాన్ని హిందీ తనలో ఇముడ్చుకోవాలనీ, 15 ప్రాంతీయ భాషల వికాసమే హిందీ భాష వికాసమని ఆమె అన్నారు.

సమ్మేళనం ప్రధాన కార్యదర్శి శ్రీ ఆనందగోపాల్ చెరిచే చేసిన ప్రసంగంలో "సమధిక ప్రయోజకమే" అన్న అర్థాన్ని విశదం చేయడానికి హిందీ భాష సారళం కావాలని అన్నారు. సాంకేతికంగా దినదినాభివృద్ధి చెందుతున్న

నక్సలైట్ ఖైదీలపై లాఠీచార్జీ ఆరోపణ

దర్యాప్తుకు విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 22— ఖమ్మం జిల్లాలో నక్సలైట్ ఖైదీలపై లాఠీచార్జీ ఆరోపణ గురించి, విరాహార దీక్షలో వున్న ఖైదీలపై అధికారులు చేయవలసిన వైఖరి గురించి చర్యాప్తు జరపాలని ఏడుగురు రాజకీయేతరులు, 'ఫ్లవ' రచయితలు విన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

సికింద్రాబాద్ క్షుద్ర కేసులో నిందితులైన ఐ. మల్లికార్జునశర్మ, కె. సాంబశివరావు, కె. నారాయణ, చందలగూడా జైలు నుంచి తమను ముషీరాబాద్ జిల్లా జైలుకు బదిలీచేయాలని కోరుతూ డిసెంబరు 28 నుంచి నిరాహారదీక్ష చేస్తున్నారని వారు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

సంయుక్త ప్రకటనపై పంతకాలు చేసినవారు: శ్రీ ఎ. శ్రీరాములు, శ్రీ వి. వెంకట్రెడ్డి (కాసరపత్యులు), శ్రీ వై. వి. కృష్ణారావు, శ్రీ ఎన్. రామకృష్ణయ్య (ఎం. ఎల్. సీలు), శ్రీ ఎం. రంగనాథం, శ్రీ చెరబండరాజు (విప్లవ రచయితలు).

నగరాలలో భూముల విక్రయంపై ఆంక్ష

కేంద్ర మంత్రి శ్రీ ధారియా వివరణ

పూనా, జనవరి 22— నిర్దిష్ట పరిమితికి మించి నగరాలలోని భూములు విక్రయించ ఆంక్షలు విధించాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను కోరింది.

విన్న ఇక్కడి ఇంజనీర్లు, వాస్తుశిల్పుల సభలో కేంద్ర గృహ నిర్మాణ శాఖ స్టేట్ మంత్రి శ్రీ ధారియా ప్రసంగిస్తూ, ఆంధ్రప్రదేశ్ తోపాటు మూడు రాష్ట్రాలు ఈ దిశగా తీర్మానాలు చేశాయని అన్నారు.

కేరళలోని తిరువేంద్రం జిల్లాకు చెందిన సభ్యుల వద్ద గ్రాఫైట్ గనులను కనుగొన్నట్టు తిరువేంద్రం వార్త.

గ్రామోద్యోగుల సమ్మెకు ప్రజాప్రతినిధుల మద్దతు

సంయుక్తకార్యాచరణమండలి అధ్యక్షునివెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 22— ఆంధ్రరాయలసీమ ప్రాంతాలు కడపలో 16 రోజులుగా చేస్తున్న సమ్మెలో మాటికి 90 మంది గ్రామోద్యోగులు చేస్తున్న సమ్మెకు ప్రజాప్రతినిధుల మద్దతు తగదని సంయుక్త కార్యాచరణ మండలి అధ్యక్షులు శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ నేడొక ప్రకటనలో పేర్కొన్నారు.

ఫిబ్రవరి ఒకటవ తేదీనుంచి తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త సమ్మెకు ప్రారంభించేందుకు [illegible] అయిన హస్తంవ్యక్తం చేశారు.

సమస్యల పరిష్కారానికి కార్యాచరణ [illegible] అధ్యక్షుడు శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే [illegible] ఇవ్వడం, వైద్యసౌకర్యం, పారిశ్రామికం, ప్రాధాన్యత ఇవ్వడం, సమస్యలు పరిష్కారానికి కమిటీలు ఏర్పాటు చేయడం, ఇవి ప్రధాన సమస్యలు అయినప్పటికీ ఇంకా పలు సమస్యలు వున్నాయి. ఇవి ప్రధానంగా ఇంజనీరింగ్ కార్మికులకు సంబంధించినవ

పశ్చిమాసియాలో తిరిగి యుద్ధ ప్రమాదం: ఫోర్డ్ హెచ్చరిక

వాషింగ్టన్, జనవరి 22 — పశ్చిమాసియాలో యుద్ధం ప్రజ్వరిల్లే ప్రమాదం హెచ్చుగా ఉందని అమెరికా ప్రెసిడెంట్ జెరాల్డ్ ఫోర్డ్ హెచ్చరించారు.

1975 లో ఆయన మొట్టమొదటిసారిగా పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ పరిణామాలలో అమెరికా సైనిక జోక్యానికి ప్రయత్నించే ముందు అమెరికా ప్రభుత్వం కాంగ్రెసు అనుమతి కోరగలదని చెప్పారు.

విధేయాంలో అమెరికా తటస్థ సైనిక జోక్యానికి పరిస్థితులు ఏర్పడినట్లయితే తాను ప్రస్తుతం భావించుచుండే పద్ధతులకు ఫోర్డ్ బదులు చెప్పారు.

అమెరికాలో పెట్రోల్ రేషనింగు పోర్డ్ తన తీవ్ర వ్యతిరేకతను వెలిబుచ్చారు. అది సమస్యగా అదుపు పరచదోదని, అనుచితమని కూడా ఆయన అన్నారు.

కడచిన వారంలో కాంగ్రెసుకు ఇచ్చిన సందేశంలో పేర్కొన్న కొత్త పన్నులను ప్రెసిడెంట్ సమర్థించాడు.

పశ్చిమాసియాలో పెట్రోల్ ఉత్పత్తి చేసే దేశాలపై అమెరికా సైనిక పన్ను జోక్యానికి గల అవకాశాల గురించి ప్రశ్నించగా ఒక దేశం తీవ్రమైన చిక్కులను గురిచేస్తే నప్పుడు. తనకు తాను రక్షించుకోవడానికి అట్టి చర్య అవసరం కావచ్చని ఫోర్డ్ జవాబు చెప్పారు.

1973 అక్టోబర్‌లో విధించినట్టు పెట్రోల్ సరఫరాపై ఉత్పత్తి దేశాలు నిషేధం విధించినట్లయితే, అది సైనికచర్య జోక్యానికి తగు కారణం కాగలదనికూడా ఆయన చెప్పారు.

సైగాన్‌కు అదనంగా 30 కోట్ల డాలర్ల సహాయం

దక్షిణ వియత్నాం, కంబోడియాలకు మరి 30 కోట్ల డాలర్ల చొరకు సహాయం అందజేయవలసిందిగా కాంగ్రెసును కోరగలనని ఆయన అన్నారు.

అయితే, కమ్యూనిస్టుదాడుల ప్రమాదానికు దక్షిణ వియత్నాంలకు సహాయం చేసే విషయంలో తటస్థ అమెరికా సైనిక జోక్యం కలిగించుకొనే సంకల్పం లేదని ఆయన స్పష్టం చేశారు.

దక్షిణ వియత్నాం, కంబోడియాలకు ఈనెలలో మరణాలు చేసిన 30 కోట్ల డాలర్లకు అదనంగా 30 కోట్ల డాలర్లు మరణాలు చేయవలసిందిగా కాంగ్రెసును కోరగలనని ఆయన అన్నారు.

దక్షిణ వియత్నాంకు మద్దతు ఉత్తర వియత్నాంపై అమెరికా రహస్య దాడులు ప్రారంభించవలదా అని ప్రశ్నించగా "అలవాటే అంశాలపై ఇప్పుడేమీ గాదాలు చేయడం సముచితంగా దానిస్తున్నాను" అని ఆయన బదులు చెప్పారు.

పశ్చిమాసియాలో యుద్ధప్రమాదం చాలా హెచ్చుగా వున్నదని, ఈ ప్రమాదాన్ని నివారించడానికి ఇజ్రాయిల్‌కూడ, అరబ్ దేశాలకు అమెరికా పరస్పర అవగాహనను ఏర్పరచుకోవలసి వస్తుందని ఫోర్డ్ చెప్పారు.

అక్కడ, ఇరువురు సమస్యలను ఎదుర్కొనడానికి తాను సూచించిన పథకంలో కొన్ని భాగాలను కాంగ్రెసులోని డెమొక్రాట్లు విమర్శించినప్పటికీ, ఈ పథకంలో హెచ్చుమార్పులు జరగవని కాంగ్రెసు కోరలేదన్న అభిప్రాయాన్ని ఫోర్డ్ వ్యక్తంచేశారు.

ఈ ఏడాది మూడు వేల కోట్ల డాలర్ల లోటు, వచ్చే ఏడాది 4500 కోట్ల డాలర్ల లోటు తప్పదు దాదాపుగా పున్నప్పటికీ, దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి కాపాడడానికి తీవ్రమైన చర్యలే అవసరమని ఫోర్డ్ తెలియజేశారు.

పశ్చిమాసియాపై అమెరికా వైఖరి

ఇరాక్‌కు ఆందోళన కలిగిస్తున్నట్టు ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, జనవరి 22— పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితి పట్ల ఇరాక్ పెట్రోల్ పరిశ్రమ అక్రమణకు అమెరికా పెదరింపులపై ఇరాక్ ప్రధాన ఆందోళన చెందుతున్నట్టు ప్రధాని ఇందిరాగాంధీ గురువారం ఇక్కడకు వచ్చిన ఇరాకు విదేశీ వ్యవహారాల మంత్రి తారిఖ్ అజీజ్‌తో చర్చించారు.

ఇరాక్ విదేశాంగ మంత్రి ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

డీ గోల్ రిపోర్టు, హిందూ మహాసముద్రంలో అగ్రరాజ్యాల పోటీ విషయంగా కూడా ఇరాక్ భారతులతో తాను చర్చించినట్లు తెలిపారు.

ఇరాక్ పర్యటన చాలా ఉపయోగకరంగా వున్నట్టు తెలిపారు.

ఎక్సయిజ్ పన్నుపడే వస్తువులపై ఆంక్షలు

కేంద్ర ప్రభుత్వం చర్య

న్యూఢిల్లీ, జనవరి 22— ఎక్సయిజ్ పన్ను పడుతుంది జాగ్రత్తపర్యగా ఎక్సయిజ్ పన్ను పడింపుకు గురికాగల వస్తువులను ఫ్యాక్టరీల నుంచి లేదా గోదాములనుంచి లీసుకు పోకుండా కేంద్రప్రభుత్వం ఆంక్ష విధించింది.

ఇటువంటి సందర్భంలో ఈ వస్తువులను కొనుగోలుచేసే ప్రభుత్వాలను సమ్మతి చేయడానికి, వాటి ధరలను పెంచడానికి ఎటువలేకుండా చేయడానికి ఈ ఆంక్షలను విధించారు.

మిజోరం పరిస్థితి

బజాల్‌లో కేంద్ర హోం మంత్రి చర్చలు

షిల్లాంగ్, జనవరి 21— కేంద్ర హోం శాఖ మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేడు సిక్కిం ప్రెసిడెంట్ గవర్నరు శ్రీ ఎం. కె. విశ్వనాథన్, ముఖ్యమంత్రి శ్రీ మహాదేవ్, ఇతర మిజోరం మంత్రులతో అయిజాల్‌లో ఉన్నతస్థాయి చర్చలు జరిపారు.

మిజోరం పోలీసు ఉన్నతాధికారుల హత్యలతో సహా రాష్ట్రంలో పరిస్థితి గురించి శ్రీ రెడ్డి చర్చలు జరిపినట్టు తెలుస్తున్నది.

చిత్రజ్యోతి

"జమీందారుగారి అమ్మాయి"

సింహగిరి సర్వాంతర్యామి మహిమవల్ల కాలంతోపాటు మారలేక అనాదిగా వస్తున్న దాన ధర్మాలకు అట్టి సర్వస్వాన్ని కోల్పోయాడు. చివరకు అనాథశాలకు వస్తున్న ఇంద్రభవనాన్నికూడా ఆ దాన ధర్మాలకు అంకితం చేసి తను కన్నబిడ్డలతో వాటి సత్రాలు పాలయ్యాడు. పిచ్చివెయిదాలను తన బిడ్డ మహీపతిని మాత్రం పార్వతి తన ఇంద్రభవనాన్ని కొన్న లక్ష్మీకాంతరావు గారింట్లోనే బతకనిస్తూ చేరింది సంబంధాన్ని పోషించేయమని. అయితే, అక్కడకు తెలిస్తే అంటి ఎక్కడి బాధపడిపోతుందో నని ఆ చేరు కథను అంటి దాచివేసి. గత్యంతరం లేక ఉద్యోగం చేస్తూ దన్న దారలో కృంగిపోతున్న అంటిని అనుసరిస్తూ "నేనికి రెండుపదుల వయసు. భోజనం, వసతి అన్నీ అక్కడే వారాని కొకసారి ఇంటికి వచ్చి వెళతాను" అంది.

"ఇదేం పనికిమాలిన పని? ఎలా చెప్పగల్గావు పిల్ల పరాయిపోట..." గొంతుదాటివస్తున్న దుఃఖాన్ని కిమ్మనకు హాలాహలం మింగినట్టుగా దిగమింగుతూ దుర్గ కంఠంలో అన్నాడు మహీపతి.

"అవుపిల్లల స్కూలేకదా నాన్నా! పిల్లలకి స్నానాలు చేయించడం, బట్టలు మంచి చెప్పడం చూడ్డం...ఇందులో అనాదరవం ఏముంది నాన్నా...పైగా పుణ్యం కూడా" అంటి తను పనిచేస్తున్నది "అవుపిల్లల స్కూలు" అనే భావం తండ్రికి కలగాలని పార్వతి.

"పుణ్యం..." అని విస్తార్చి-మహీపతి బాగా లోనికెళ్ళాడు.

పార్వతి కన్నీ జపాకుసుమాలు అయినాయి. అది చూసిన అక్కగారు లక్ష్మి "అదేంటమ్మా" అంది.

"నాన్నకి ఇంత పెద్ద అర్థం చెప్పాల్సొచ్చిందిలమ్మ" కన్నీళ్ళలో అంది పార్వతి.

"తప్పదుమరి-ఏంచేస్తాం" అని ఓదార్చింది లక్ష్మి.

నవతచిత్ర పతాకం కింద శ్రీ ఎస్. కృష్ణంరాజు శ్రీ సంగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో నిర్మించిన "జమీందారుగారి అమ్మాయి"లో ఒక సన్నివేశం.

ఈ చిత్రంలో కారణ. గుమ్మడి, రంగనాథ్, అల్లురామలింగయ్య, రాజబాబు, గిరిబాబు, రావికొండలరావు, సూరపి, ఎం. వెంకటేశ్వరరావు, కృష్ణకుమారి, మమత, టి. జి. కమలాదేవి, గిరిజారాణి మొదలైన వారు ప్రధాన పాత్రలు ధరిస్తున్నారు.

మాటలు: డి. వి. నరసరాజు, ఛాయాగ్రహణం: సుఖదేవ్, సంగీతం: టి. కె. వెంకటేష్.

"జీవన జ్యోతి"లో వాణిశ్రీ, శోభన్‌బాబు

మొగుడా - పెళ్ళామా

వివాహితులైన యువతీ యువకులు కలుసుకుంటూ కాలం వహించేటికి ప్రతి సమస్యను విస్తృతపర్చి— మొగుడా-పెళ్ళామా— అన్న ప్రశ్న చిత్రమంలో ఉదయిస్తూ వుంటుంది.

సంపాదించేవి పుడుతుంటే ఇల్లు చక్కదిద్దే శ్రీమతులైనా కొన్ని కుటుంబాలలో మెరుగు, కొన్ని కుటుంబాలలో పెళ్ళాం పనాయిస్తూ వుండడం కాస్త వస్తుంది. మొగుడు, పెళ్ళాము ఉద్యోగస్థులయితే ఉన్నవుడే సమస్యలు మరీ విపరీతంగా పుంటాయి.

శంకర్, ఉమ ప్రేమించి పెళ్ళి చేసుకున్నవారు. వారువరుసగా ఉద్యోగస్థులు. జీవితంలో వా రెదుర్కొన్న సమస్యలను రోజు రోజుకు వివరించి "మొగుడా-పెళ్ళామా" చిత్రాన్ని రూపొందించారు.

వి. నారాయణరెడ్డి ఈ చిత్రంలో వేషం వేసినప్పటికీ, ఎమోషనల్ హీరోగా ఈ చిత్రంలో తెలుగు తెరపై నటించడం ఆకర్షణీయం. దర్శకుడు వి. వి. సుబ్బారావు తమ దర్శకత్వం వహించిన చిత్రంలో అక్కడ-ఇక్కడ-కాకుండా వుంటూ ఆలోచించి ఈ చిత్రంలో బాగా పర్చారో తన పద్ధతి.

తారాగణం: కృష్ణంరాజు, గుమ్మడి, అల్లు రామలింగయ్య, నాగభూషణం, రావి కొండలరావు, రంగనాథ్, నిర్మల్, కృష్ణకుమారి, నరసింహరాజు, బేబి, రోజారమణి, పండరీబాయి, మాస్టర్ అనూరాధ, శ్రీవాణి, పుష్పలత, తన్నీరు రమ్మారావు.

సాంకేతిక వర్గం: సంభాషణలు: వీటిపల్లి [illegible] ఎస్. నంది, కెమెరా: శ్రీకాంత్, [illegible] వ్యవహించినట్లు [illegible] దర్శకుడు: ఎస్. హనుమంతరావు.

"పంచదంటి సంసారం"లో రాజబాబు, రమాప్రభ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము — ప్రజాపనుల శాఖ

కృష్ణా, గోదావరి జిల్లాల కాల్వల మరమ్మత్తు పనులకు

టెండరు నోటీసు

నెం. 3688 యం — తేదీ 30—12—74

చేసు చేయగా నీడబేసిన చెందర్లు ఈ దిగువ సంతకాలు చేసిన పనిచేయుటకు, మొదటి తరగతి, రెండవ తరగతి, మూడవ తరగతిలయిన నమోదు కాబడిన కాంట్రాక్టర్లు సుండి, మూసివేండింగు ఇంజనీరు, ప్రజాపనులశాఖ, స్పెషల్ డ్రయినేజ్ సర్కిల్, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా వారి కార్యాలయములో 21.1.75 తేదీ మధ్యాహ్నము 3.00 గంటలవరకు టెండరులు కోరుచున్నారు.

చెందర్లు అదేరోజు మధ్యాహ్నము 3.30 గంటలకు పనిచేయు చెందర్లగాని, లేక వారి అనుమతి పొందిన ప్రతినిధుల సమక్షములోగాని తెరవబడును.

క్రమ సంఖ్య	పని యొక్క పేరు	ప్రకటన ధరావతు సొమ్ము: వలానా లేక బ్యాంకు డిమాండు డ్రాఫ్టు	ప్రకటన ధరావతు సొమ్ము: బ్యాంకు గ్యారంటీ	కాంట్రాక్టు ఫారము	పని పూర్తి చేయు కాలము	చెందర్లు పేర్కొన్న మొత్తము (ప్రస్తుత అంచనా)
		రూ. రా	రూ. రా			రు. పై.
1.	కృష్ణాజిల్లాలో ఉప్పుటేరు మైలు 11/0నుండి 11/6 వరకు గల రీచ్‌లో 350 మీటర్లు పొడవున కట్ట అప్ (–) 1.50 మీటర్ల నుండి (–) 2.50 మీటర్లు చెవలను త్రవ్వుటకు	3.810/–	2540/–	ఎల్. ఎస్.	3 నెలలు	20_85

1. చెందర్లు నీడబేసిన కవర్లలో వుంచి కాంట్రాక్టరు పేరు, పని వివరము కవరుపై వ్రాసి, సూపరింటెండింగు ఇంజనీరు, ప్రజాపనుల శాఖ, స్పెషల్ డ్రయినేజ్ సర్కిలు, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ అను చిరునామాకు పంపవలయును.
2. చెందరు షెడ్యూళ్ళగోరకు దరఖాస్తులు తీసుకొనుటకు లఖరు తేదీ 27_1_1975.
3. చెందరు షెడ్యూలు ఆఫీసు క్లాజులో ఈ క్రింది సుదహరించిన ఫారాలు. "832 పి. డబ్లు. రెమిటెన్సెస్-అదర్ రెమిటెన్సెస్" ఎక్సిక్యూటివ్ ఇంజనీరు, ప్రకాపనులు శాఖ, డ్రయినేజి డివిజన్ (మ్యా) వీరువుం, పశ్చిమ గోదావరి జిల్లావారి భాతాకు చెందరు షెడ్యూళ్ళ ఖరీదు కొరకు ఆపకట్టి, చెందరు షెడ్యూళ్ళ కొరకు పంపు దరఖాస్తులకు ఈ వలానా రసీదు జతపర్చవలయును. వీరు ఏ తరగతి కాంట్రాక్టరుగా నమోదు అయినది తెలుపుట నమోదు పత్రమును కూడ దరఖాస్తుకు జతపర్చవలయును.
4. చెందరు షెడ్యూళ్ళు సూపరింటెండింగు ఇంజనీరు, ప్రజాపనుల శాఖ స్పెషల్ డ్రైనేజ్ సర్కిల్, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా వారి కార్యాలయములో 21.1.75 నుండి 1.2.75 వరకు, అఫీసు పనిచేయు కాలములలో స్వయముగా పొందవచ్చును.
5. సరళ సూపరింటెండింగ్ ఇంజనీరు వారు, ఎట్టి కారణము చూపకుండ, ఏ చెందరునైనను, లేదా అన్ని చెందర్లను తిరస్కరించుటకు హక్కు కలిగి యున్నారు.

(సం) కోలా జగన్నాథరావు,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
స్పెషల్ డ్రయినేజ్ సర్కిల్, ఏలూరు, ప.గో. జిల్లా.

54/Advt/75/17.1.75

వైద్య నిపుణుల రాక

వైద్య వ్యాధులు, శస్త్ర చికిత్సల బలహీనత [illegible] ఆర్. వి. రావు [illegible] ప్రసిద్ధి చెందిన [illegible] పక్షవాతం, నరాల బలహీనత, తాత బలహీనత, జీర్ణ [illegible] హస్త వైద్యుని సంప్రదించి సంతోషము పొందగలరు.

సంప్రదించు వేళలు: ఉ॥ 9.00 నుండి 1.[illegible] సా॥ 2.00 నుండి 4.00 వరకు
సంప్రదింపుకు ఫీజు: రు. 3.00.

ఇంటర్వ్యూ

21 విజయవాడ-మోడరన్ లాడ్జి, నారాయణం పేట్.
21 & 22 గుంటూరు-ఎస్.కె. గెస్ట్ హౌస్, స్టేషన్ రోడ్.
23 ఒంగోలు - హోటల్ అజీలాసి, మెయిన్ రోడ్.
24 నెల్లూరు - శ్రీ కోమల లాడ్జి, ఐ. జి. పీ.
25 తిరుపతి - హోటల్ శ్రీనివాస్, రైల్వే స్టేషన్ దగ్గర.
26 చిత్తూరు - ఎం. ఎస్. ఆర్. లాడ్జి, హైరోడ్.

KARTHIKEYA VAIDYASALAI, PALANI-624601, Tamil Nadu.

సర్వారాయ టెక్స్‌టైల్సు లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు,
పీఠాపురం, కాకినాడ.
తూర్పు గోదావరి జిల్లా

శ్రీ రెడ్డి అప్పన్నగారికి చెందిన 20942 నుండి 209471 వరకు గల నకలు సర్టిఫికేట్లు 562 వెంటనగల సాధారణ షేరు సర్టిఫికెట్లన్నీ 2355 ప్రతిపత్రాలు షేరు లాటుకు 83 చొప్పున సర్టిఫికెట్లన్నీ పోయినట్లు ఎక్కడనో జారిపడ్డాయనే రూపాన్ని ఇప్పటికే వలసినదిగా కోరబడినది.

ఈ విషయములో మా కంపెనీకి తి. 15-2-1975 తేదీలోగా ఎట్టి అభ్యంతరములు చేరని ఎడల డూప్లికేట్ సర్టిఫికెట్లు జారీచేయబడును.

ఫర్ సర్వారాయ టెక్స్‌టైల్సు లిమిటెడ్
యస్. వి. పి. వి.
కాకినాడ — చలపతిరాపు,
తి. 21-1-75 మేనేజింగు డైరెక్టరు.

వర్గీకృత ప్రకటన

చెందరు నోటీసు

టీరాం మునిసిపాలిటీ
Roc. No. 6821/F.—74/20 1-75

ఎ పి జి. 2253 నెంబరుగల రెండు చక్రాల ట్రాక్టరు రిపేర్లు, దాని పునర్నిర్మాణము చేయుటకుగాను 10_2_75 తేదీ సాయంకాలము 4.00 గంటల వరకు ఈ దిగువ సంతకము చేసిన వారిచే గాని లేదా వారి అనుమతిపొందిన వారిచేగాని సీలువేసిన చెందర్లు తీసుకొనబడి. అదే రోజు 4.30 గంటలకు అక్కడను హాజరయిన చెందరుదారుల సమక్షమున తెరవబడును. ప్రతి చెందరుతో చెందరు రూపక్తు రు.100-00లు మునిసిపల్ ఖజానాలో చెల్లించిన చలానాను జతపరచవలయును. చేయవలసిన రిపేర్ల వివరములు ఆఫీసు పనిచేయు వేళలందు టీరాం మునిసిపల్ ఆఫీసర్ జూనియర్ ఇంజనీరు నుండి తెలుసుకొనవచ్చును.

(సం) పి. దాక్షిణ్యరావు,
కమీషనరు,
టీరాం మునిసిపాలిటీ.

క్రొత్త సంవత్సరపు పోటీ

సహాయపడుచు 50 మెస్తరంగల నమూనా

6	15	11	17
9	14	8	13
15	5	18	12
20	10	19	7

మొదటి బహుమతి: రాజమోటార్ స్కూటర్ (దాదా)
రెండవ బహుమతి: ఆటోమాటిక్ కెమెరా.
మూడవ బహుమతి: (150 లేక ఆపైన) 3 బ్యాండ్ ఫేమస్ లక్ పవర్ట్ (ట్రాన్సిస్టర్ ధర రు.270/-లతో సమం ధర.

6 (లేదు)నుండి 21(ఇరవైఒకటి) వరకు గల అంకెను విడువుగా అనుకూలంగా, అడుమూలగా ఏదు కూడినా మొత్తం 34 (యాభైనాలుగు) వచ్చునట్లు ఒక అంకెను ఒకసారి ఉపయోగించి పై 16 భాగాలను పూరించవలెను.

పూరించిన బహుమతిని తప్పక గెలుపొందగలరు.

ఆఖరి తేదీ 3-2-75 — ఫలితం తేదీ 5-2-75

ఎంట్రీలు హిందీ లేక ఇంగ్లీషులో సాదా కాగితంపైన పంపాలి. ఫలితంకొరకు 40 [illegible] పంపాలి. ప్రతి ఎంట్రీకి ఒక కొత్త సంవత్సరం [illegible] ఉచితంగా ఇవ్వబడును.

ATCO P.O. Box No. 188, Indore-1 (M.P)

రేపే విడుదలు!

-సూరయం అనుబంధం-
ఈ దిగువ కేంద్రములలో....

విజయవాడ	—	నటరంగ్ ఎ/సి
గు. టూరు	—	లిటిల్ కృష్ణా
విశాఖపట్టణం	—	రామకృష్ణా పిక్చర్‌ప్యాలెస్
రాజమండ్రి	—	కుమారి పిక్చర్ ప్యాలెస్
కాకినాడ	—	విజయ్ టాకీస్
విజయనగరం	—	వెంకటేశ్వర టాకీస్
నెల్లూరు	—	విజయ్ మహల్
ఏలూరు	—	వేదరాజ్ థియేటర్
భీమవరం	—	మారుతీ టాకీస్
అమలాపురం	—	రమా పిక్చర్ ప్యాలెస్
మచిలీపట్నం	—	మినర్వా టాకీస్
ఒంగోలు	—	వెంకటేశ్వర పిక్చర్ ప్యాలెస్
హైదరాబాద్	—	సాగర్ & రీగల్
సికిందరాబాద్	—	అజంతా
ఖమ్మంమెట్	—	ప్రభాత్ టాకీస్
వరంగల్	—	రాజరాజేశ్వరీ టాకీస్
నిజామాబాద్	—	విజయా టాకీస్
కర్నూలు	—	నేతాజీ టాకీస్
అనంతపురం	—	రామచంద్రా టాకీస్
కడప	—	కృష్ణా పిక్చర్ ప్యాలెస్
నంద్యాల	—	చంద్రశేఖర్ పిక్చర్ ప్యాలెస్
మదనపల్లి	—	మధుసూధన టాకీస్

2—2—1975 నుండి

తిరుపతి	—	ప్రతాప్ టాకీస్





తరువాయి 4వ పేజీ

నీటిపారుదల పథకాలకు 0 కోట్లు

వృద్ధి సంస్థ సంకల్పం

హైదరాబాదు, జనవరి 22 — ఆంధ్ర ప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి సంస్థ జనవరి ప్రణాళికలో 34.70 కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టనున్నది. ఇందువల్ల పరిశ్రమలలో పెట్టే మొత్తం పెట్టుబడి 327 కోట్ల పుంటుంది. సంస్థ సహాయంతో నెలకొల్పే పరిశ్రమలవల్ల 60 వేల మందికి ప్రత్యక్ష ఉపాధి లభిస్తుంది. ఇదికాక, మరొక 1,60,000 మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుంది.

సంస్థ అధ్యక్షుడు శ్రీ ఏ. రామచంద్రా రెడ్డి నేడు విలేకరులకు ఈ విషయం వెల్లడిస్తూ, ప్లాస్టిక్, ట్యూబులు, స్పాంజ్ ఐరన్, నైలాన్ ఫిలామెంట్ దారం, పైప్ లైన్లు, కాస్టిక్ సోడాతో సహా విభిన్న పరిశ్రమలు నయం కరంగంలో స్థాపనకు 28 లైసెన్సులను సంస్థ పొందినట్లు తెలియజేశారు.

వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్న లక్ష్యానికి అనుగుణంగా ఆరు పెద్ద పరిశ్రమలైన ప్లాస్టిక్, ట్యూబుల కర్మాగారం, స్పాంజ్ ఐరన్ కర్మాగారం, నైలాన్ ఫిలామెంట్ దారం ఫ్యాక్టరీ, రాయలసీమ కాగితం మిల్లు, రేయాన్ గ్రేడ్ పల్ప్, నాగార్జున స్టీల్ లిమిటెడ్‌లను రాష్ట్రంలోని మూడు ప్రాంతాలలో నెలకొల్పుతున్నట్లు శ్రీ రామచంద్రా రెడ్డి చెప్పారు.

తెలంగాణా ప్రాంతంలో 12.71 కోట్లు, రాయలసీమ ప్రాంతంలో 9.79 కోట్లు, కోస్తా ఆంధ్రప్రాంతంలో 10.40 కోట్లు పెట్టుబడి పెడుతున్నట్లు ఆయన వివరించారు.

వెనుకబడిన ప్రాంతాలలోనేకాక, గిరిజన ప్రాంతాలలోకూడా పరిశ్రమల ఏర్పాటుకు తమ సంస్థ సంప్రదిస్తున్నదని శ్రీ రామచంద్రా రెడ్డి తెలియచేశారు. ఇందుకు సంస్థ 2.31 కోట్లు పెట్టుబడి పెడుతుంది. ఇందువల్ల మొత్తం పెట్టుబడి 23.10 కోట్లుగా వుంటుంది.

గిరిజన ప్రాంతంలో జనవరి మిల్లు ఏర్పాటుకు సంస్థ ఉద్దేశించింది. స్థానికులే ఉద్యోగాలు కల్పించాలని సంస్థ ఒత్తిడి చేస్తున్నదని. ఈ విధానంలో భాగంగా, గిరిజన ప్రాంతాలలో ఏర్పాటుచేసే పరిశ్రమలలో అక్కడివారికే ఉద్యోగాలు లభించేటట్లు చూస్తుందని అధ్యక్షుడు వివరించారు.

సంస్థ కార్యకలాపాల విస్తరణకు అవసరమయినంతవరకు ప్రధాన అవసరంగా వున్నదని ఆయన అన్నారు. ఈ సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం కేవలం 17 లక్షల మాత్రం కేటాయించింది. ఇది ఇంకా పెంచింపబడాలన్న ఆకాంక్షను శ్రీ రామచంద్రా రెడ్డి వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి సంస్థ కార్యకలాపాలపై ఫైనాన్స్ చేయవలసిందిగా భారత పారిశ్రామికాభివృద్ధి బ్యాంకును కోరినట్లు ఆయన తెలిపారు.

రెండు లక్షల మేరకు ప్రజలను, బ్యాంకును మోసం

హైదరాబాదులో ఇద్దరి అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 22 — ప్రజలను, దీనార్తులను రెండు లక్షల రూపాయల మేరకు మోసంచేసినందుకుగాను కె. కన్నన్, కె. కృష్ణన్ అనేవారిని నగర గూఢచారి శాఖ నేర విభాగంవారు ఈనెల 17 న తేదీన అరెస్టు చేశారు.

వారిద్దరు తమిళనాడులోని పాయంగోని గ్రామం నుంచి నగరానికివచ్చి, రాధా ఎంటర్‌ప్రయిజెస్, రాధా ఫైనాన్స్, ఛిట్ ఫండ్స్ ప్రయివేట్ లిమిటెడ్ పేరుతో అంట నగరాలలోను, వరంగల్‌లోను సంస్థలు స్థాపించి వాటిద్వారా ప్రజలకు నాంపల్లి మంజిలాదులో వున్న దేనాబ్యాంకు శాఖలను రెండులక్షల రూపాయలవరకు మోసం చేసినట్లు పోలీసు ప్రధాన కార్యాలయంనుంచి విడుదలయిన ఒక ప్రకటనవల్ల తెలుస్తున్నది.

నేరవిభాగం ఇన్‌స్పెక్టరు శ్రీ ఎ. లక్ష్మణరావ్ నిందితులను అరెస్టుచేసి మూడవ నగర మేజిస్ట్రేట్ శ్రీమతి సరస్వతీదేవి ముందు హాజరుపరిచారు.

కైర్లాంచాల్ సి. ఐ. డి. అదనపు పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎం. వి. నారాయణమూర్తి డి. ఎస్. పి. శ్రీ ఎ. ఎస్. రామమూర్తి పర్యవేక్షణలో దర్యాప్తు జరుగుతున్నది.

దిగుమతి లైసెన్సుల కుంభకోణంపై పార్లమెంటరీ దర్యాప్తు

తమకోర్కెలో ఎట్టిమార్పులేదని ప్రతిపక్షాల ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 21 — దిగుమతి లైసెన్సుల కుంభకోణంపై పార్లమెంటరీ దర్యాప్తు జరపాలన్న తమ కోర్కెను శ్రీ ఎల్. ఎన్. మిశ్రా మృతి కారణంగా ప్రతిపక్షాలు విడనాడలేవు.

ఎనిమిది కమ్యూనిస్టేతర, ప్రతిపక్ష నాయకులు నేడొక ప్రకటనలో ఈ విషయం స్పష్టంచేస్తూ, వ్యక్తులపై తమకు ఆసక్తిలేదనీ, సమస్యల ప్రాతిపదికన స్వభావం తమకు ముఖ్యమని పేర్కొన్నారు.

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ సింగ్ కొనసాగుతున్నదానికి ఇలాంటి సమస్యలపై కదలకుండా విచారణ జరపడం అవసరమని వారు చెప్పారు.

జాంబియా క్యాబినెట్ మంత్రి తొలగింపు

లుసాకా, జనవరి 22 — జాంబియాలో అత్యంత ప్రధానమైన రాగి పరిశ్రమ అధిపత్యంగల గనులు. పరిశ్రమల శాఖ మంత్రి అంద్రూ కాషిక్‌ను మంత్రివర్గంనుంచి తొలగించారు.

పారిశ్రామిక శిక్షణ సంస్థల సిబ్బంది జీతాల హెచ్చింపు

హైదరాబాదు, జనవరి 21 — రాష్ట్రంలోని పారిశ్రామిక శిక్షణ సంస్థలలో (ఐ. టి. ఐ.) ఉద్యోగులకు నెలకు 50 నుంచి 100 రూపాయల వరకు అదనంగా లభిస్తుంది. వృత్తిపరమైన విద్యాసంస్థల జాతీయ మండలి సిఫారసులను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన పరిణామంగా ఈ అదనపు మొత్తం లభించనున్నట్టు శాసన మండలి సభ్యుడు శ్రీ డి. ఎస్. శివరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వివరించిన వేతనస్కేళ్ళు ప్రకారం, పారిశ్రామిక శిక్షణ సంస్థలలోని సూపరింటెండింగ్ సీనియర్ ఇన్‌స్ట్రక్టర్లకు, మెయింటెనెన్స్ మెకానిక్‌లకు 90 రూపాయల గ్రూప్ ఇన్‌స్ట్రక్టర్లు జూనియర్ ఆప్రెంటీస్ అధ్యయనజ్ఞులకు 100 రూపాయల అదనంగా లభించనున్నట్టు ఆయన తమ ప్రకటనలో తెలిపారు. పేరాసెటిక్స్ ఇన్‌స్ట్రక్టర్లకు 60 రూపాయలు, మోటార్ డ్రైవింగ్, డ్రాయింగ్ ఇన్‌స్ట్రక్టర్లకు 50 రూపాయలు అదనంగా లభిస్తుంది.

నెల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో అన్నపూర్ణ ఇన్‌సెక్టిసైడ్స్ ఇండస్ట్రీస్‌కు మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి ప్రారంభోత్సవం చేసినప్పటి దృశ్యం

కృష్ణపట్నం, కాకినాడ, బందరు రేవుల అభివృద్ధి

—మంత్రి శ్రీ మునిస్వామి వివరణ

కాకినాడ, జనవరి 21 — ఉపగ్రహాలు సిద్ధంచేసిన ప్రాజెక్టు నివేదికల ఆధారంగా బందరు, కాకినాడ, కృష్ణపట్నం రేవుల అభివృద్ధిని ప్రభుత్వం చేపట్టినట్టు ఆంధ్రప్రదేశ్ రేవులు, మత్స్యకార మంత్రి శ్రీ డి. మునిస్వామి నిన్న ఇక్కడి చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ చిన్న రేవుల అభివృద్ధి బోర్డును మంత్రి ప్రారంభిస్తూ, ఇక్కడ నెలకొల్పే నాగార్జున ఎరువుల ఫ్యాక్టరీకి అవసరమయిన ముడిసరుకులు మున్నగునాటిని రవాణాకు అనువుగా కాకినాడ రేవు అభివృద్ధికి 9.5 కోట్ల అవసరమని ఆయన అన్నారు. ఈ విషయంలో కేంద్ర సహాయాన్ని రాష్ట్రప్రభుత్వం కోరుతున్నదని శ్రీ మునిస్వామి చెప్పారు.

బందరు రేవు అభివృద్ధికి కోటి 25 లక్షలు, కృష్ణపట్నం రేవు అభివృద్ధికి 50 లక్షల రూపాయలు బడ్జెట్ ప్రణాళికలో కేటాయించినట్టు మంత్రి తెలియజేశారు. నిజాంపట్నం, రాయపట్నంలతోపాటు ఈ మూడు రేవులలో కూడా చేపల రేవుల అభివృద్ధికి చర్యలు తైకొంటున్నట్టు ఆయన చెప్పారు.

చిన్న రేవుల అభివృద్ధి మండలి కార్యదర్శి, స్టేట్ పోర్టు ఆఫీసర్ శ్రీ ఎం. సత్యానందం ప్రసంగిస్తూ, నాల్గవ ప్రణాళికా కాలంలో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షిస్తూ, అయిదవ ప్రణాళికా కాలంలో వాణిజ్యరంగంలో చేపట్టనున్న కార్యక్రమాన్ని వివరించారు. నాల్గవ ప్రణాళికా కాలంలో 2.0 మిలియన్ టన్నుల సరుకులు రవాణా చేయడంద్వారా 120 కోట్ల రూపాయలు ఆర్జించినదని తెల్పారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ మర్రిపూడి శ్రీరామ సంజీవరావు చర్చలో పాల్గొంటూ, కాకినాడ రేవు అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం కేవలం కేంద్ర ప్రభుత్వంపై ఆధారపడకుండా ఇతర రాష్ట్రాలలో రేవుల అభివృద్ధికి ఆయా ప్రభుత్వాలు చూపిన చొరవను ప్రదర్శించాలని, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు కల్పతరువుగా రానున్న ఎరువుల ఫ్యాక్టరీకి అతి ప్రధానమైన రేవు అభివృద్ధి విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఈ సంవత్సరం బడ్జెట్‌లో 50 లక్షలు కాకినాడ పోర్టుకు, 30 లక్షలు మచిలీపట్నం పోర్టుకు, 10 లక్షలు కృష్ణపట్నం పోర్టుకు కేటాయించాలని కోరారు.

శాసనసభ్యులు శ్రీ పెదపింగళి లక్ష్మణరావు (మచిలీపట్నం) మచిలీపట్నం పోర్టుకు ఈ సంవత్సరమైనా కనీసం 30 లక్షలు కేటాయించాలనీ, ప్రతి సంవత్సరం మచిలీపట్నం, కృష్ణపట్నం పోర్టులకు 10 లక్షల రూపాయల చొప్పున మాత్రమే మంజూరు చేస్తుంటే లోగడనే చేపట్టిన కార్యక్రమాలు పూర్తికావడం దుర్లభమనీ, దాని నిర్మాణ వ్యయం పరిశీలకాగారప్రమాణంవుందనీ, కోస్టల్ షిప్పింగ్ దాన్ని ప్రోత్సహించాలనీ కోరారు.

ఇండియన్ టాడేకో అసోసియేషన్ ప్రతినిధి శ్రీ కె. వి. రత్నం ఓడ యజమానులందరు తమ సరకుల రవాణాకు కాకినాడ పోర్టు ద్వారా చేయుటకు ఎక్కువ ఆసక్తి చూపిస్తున్న దృష్ట్యా కాకినాడ రేవు అభివృద్ధి విషయంలో ప్రత్యేక శ్రద్ధచూపాలని కోరారు.

25 కోట్ల రూపాయలు ఖర్చుచేసే కెస్టర్ ఆయిల్‌ను కాకినాడ పోర్టుద్వారా ఎగుమతి చేయడానికి మిల్లు యజమానులు ఆతృత చూపుతున్న దృష్ట్యా, ఓడ యజమానులకు కాకినాడ రేవులో సరియైన సౌకర్యాలు చేయాలని కోరారు.

మంత్రి శ్రీ మునుస్వామి సదుద్దేశపూర్వకమయిన తప్పక పాటింపగలమని హామీ ఇచ్చారు.

గ్రామీణ ప్రజలనుంచి సంతకాల సేకరణ

మాజీ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జనవరి 21 — గ్రామీణ ప్రజలు తమ ఉత్పత్తులకు అర్థికంగా గిట్టుబాటు పుండే ధరను పొందాలని, అందుకు వారు సంతకాలను సేకరించి స్థానిక శాసన సభ్యులకు, కలెక్టర్లకు, హైదరాబాద్, ఢిల్లీ పట్టణాలకు మహజర్లను పంపాలని మాజీ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి నేటి పాయంత్రం ఇక్కడి జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో విజ్ఞప్తి చేశారు.

ఏ గ్రామంలో పండిన ధాన్యం అక్కడి ప్రజల అవసరాలు తీరిన తదుపరిమాత్రమే ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేయాలని అన్నారు.

ప్రభుత్వం జరుపుతున్న లెవీ విధానాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. రైతులను కించపరచడం తగదనీ, వారిపై "మీసా"ను ప్రయోగించడం శోచనీయమని ఆయన అన్నారు.

ఎరువులపై కంట్రోలు తొలగించాలనీ, "చీట్ల పద్ధతి"కి స్వస్తి చెప్పాలని అన్నారు.

పట్టణాలలో గల రైతుబజారు సంస్థలు వాటి సిబ్బందికి కావలసిన అహార ధాన్యాలను, నూనెలు, రదిదర వస్తువులను అదు నెలలకు సరిపడేవి ముందుగా కొనుగోలు చేసి వారి నిల్వలకి అందచేయాలని ఆయన చెప్పారు.

జయప్రకాశ్ నారాయణ్ ప్రజల ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారనీ, ఆయన ఉద్యమాన్ని తాను బలపరుస్తున్నానని ఆయన పేర్కొన్నారు.

విమానాన్ని మళ్ళించిన సాయుధ ఆరబ్‌ల లొంగుబాటు

బీరూట్, జనవరి 22 — ఫ్రెంచి విమానాన్ని దారి మళ్ళించి నిన్న ఉదయం బాగ్దాద్‌లో దిగిన ముగ్గురు ఆరబ్ సాయుధులు, ఏడు గంటలపాటు ఎంతో జాగ్రత్తగా వ్యవహరించి, ఆ తరువాత లొంగిపోయినట్లు బీరూట్ విమానాశ్రయం అధికారులు చెప్పారు.

ఆ విమానం నిల్చుంటి సురక్షితంగా వున్నట్టు వారు చెప్పారు

కర్ణాటక ప్రభుత్వం ఇంత వరకు 77.00 టన్నుల లెవీ ధాన్యాన్ని సేకరించినట్టు బెంగుళూరు వార్త.

శాంతియుత ప్రయోజనాలకు ఇండియా అణుపరీక్ష

—టాంజానియా హర్షం

న్యూఢిల్లీ, జనవరి 21 — ఇండియా కడచిన సంవత్సరం జరిపిన అణు పరీక్షల్లో టాంజానియా హర్షం వ్యక్తంచేసింది.

టాంజానియా విదేశీయ వ్యవహారాల మంత్రి అబ్దుల్ రహమాన్ మొహమ్మద్ మహంజా ఎనిమిది రోజుల పర్యటన నిమిత్తం నేడు ఢిల్లీకి వచ్చారు. ఈ సందర్భంలో ఆయన ఇక్కడి విలేకరులతో మాట్లాడుతూ, ఇండియా అణు పరీక్ష విషయంలో తమ వైఖరి ఇదేనని తెలిపారు.

అణు పరీక్ష విషయాన్ని [illegible] పాలక వర్గాలు వివరించినట్లు [illegible] పాలక వర్గాలు ప్రయోజనాలను [illegible] చేస్తే, టాంజానియా [illegible] ఇండియా అణు పరీక్షలు [illegible] చింది. [illegible] పేర్కొన్నట్లు

అర్థిక, సాంకేతిక, శాస్త్రీయ రంగాలలో రెండుదేశాల సహకార స్థాయిపట్ల ఉభయులు ఎంతో సంతృప్తి వ్యక్తంచేశారు. శ్రీ రహమాన్ సందర్భంగా ఏర్పరచిన [illegible] నిర్ణయించిన లక్ష్యాల [illegible] సమావేశాలు జరిగాయి [illegible] అంగీకరించాయి.

[illegible] అర్థిక సహకారం [illegible] సాంకేతిక, శాస్త్రీయ [illegible] సహకారంలో [illegible] ప్రతినిధి [illegible] అధ్యక్షుడు [illegible] పేర్కొన్నారు.

పెట్రోలు ఉత్పత్తిలో 1980 నాటికి స్వయం సమృద్ధి సాధ్యం: శ్రీ మాలవీయ ఆశాభావం

కలకత్తా, జనవరి 21 — దేశానికి అవసరం కాను 850 లక్షల టన్నుల పెట్రోలియం ఉత్పత్తుల అవసరాలను తీర్చే స్థోమత సాధించడం ద్వారా 1980 నాటికి ఇండియా పెట్రోలియం విషయంలో స్వయం సమృద్ధి సాధించగలదని ఆశిస్తున్నట్టు పెట్రోలియం, రసాయనాల మంత్రి శ్రీ కె. డి. మాలవీయ నేడు ఇక్కడ పత్రికా గోష్ఠిలో చెప్పారు.

దేశంలో ప్రస్తుతం 72 లక్షల టన్నుల క్రూడాయిల్ ఉత్పత్తి అవుతున్నదనీ, ఇదికాక 140 లక్షల టన్నులు దిగుమతి చేసుకోవడం జరుగుతున్నదనీ ఆయన చెప్పారు.

1980 అనంతరం, అంతా సవ్యంగా జరిగితే, దిగుమతులపై ఆధారపడే అవసరం వుండదని శ్రీ మాలవీయ అన్నారు.

బొంబాయి హై ప్రాంతంలో వచ్చే సంవత్సరం సెప్టెంబరు, అక్టోబరు నాటికి పదిలక్షల టన్నులు లభించగలదని, అయిదేళ్ళలో అస్సాంలో 100 నుంచి 110 లక్షల టన్నులవరకు లభించగలదని, ఇతర ప్రాంతాలనుంచి 40 నుంచి 50 లక్షల టన్నులవరకు లభించగలదని ఆయన వివరించారు. "ఈ స్థితిలో 1981 నాటికి మనం స్వయంసమృద్ధిని సాధిస్తే ఆశ్చర్య పడనక్కర లేదు" అని ఆయన అన్నారు.

పెట్రోలియం వినియోగం ప్రస్తుతం 210 లక్షల టన్నులు వున్నట్టు మంత్రి చెప్పారు. దేశానికి పెట్రోలియం ఉత్పత్తుల అవసరం 850 లక్షల టన్నులవరకు వున్నది.

త్రిపురలో సహజవాయువు

త్రిపురలోని దారమూరా ప్రాంతంలో పెద్ద మొత్తంలో సహజవాయువు లభించగలదని ఆశిస్తున్నట్టు కూడా శ్రీ మాలవీయ చెప్పారు. అందినా దుబారయితే, ఇదే అన్నిటికీ పెద్ద వాయువిశేషం కాగలదని ఆయన అన్నారు.

వాస్తవంగా ఏ మేరకు వాయువు లభించగలదో అంచనా వేసేందుకు ప్రస్తుతం త్రవ్వుతున్న బావికితోడు, పరోక్ష మూడు బావులు త్రవ్వవలసివున్నదని కేంద్ర మంత్రి చెప్పారు. ఇప్పటి వరకు జరిపిన త్రవ్వకాలు ఆశావహంగా వున్నాయని ఆయన అన్నారు. 30 కిలో మీటర్ల ప్రాంతంలో వాయు నిక్షేపాలు విస్తరించి వున్నట్టు కనుగొనడం దీని ఆయన తెలిపారు.

భూకంపంలో సర్వనాశనమయిన గ్రామం

కుండిషా, జనవరి 21 — మొన్న ఆదివారంనాటి భూకంపానికి గురైన ఏడు గ్రామాలలో ఒకటైన కరిన్ గ్రామం పూర్తిగా నాశనమయింది.

మిగిలిన ఆరు గ్రామాలలో సుమారు 60 వంతులు నాశనమయినట్టు సైనిక వర్గాల ద్వారా తెలియవచ్చింది.

ఈ గ్రామాలలోని ప్రభుత్వ భవనాలన్నీ ధ్వంసమయ్యాయి. ఆ ప్రాంతంలోని రహదారులన్నీ కూడా ఓడుదుడుగులయ్యాయి.

ఈ ప్రాంతంలో సహాయక దళాలను మూడు సైనిక హెడ్‌క్వార్టర్స్‌కు వారుతున్నారు.

మృతుల సంఖ్య 51కి పెరుగుదల

న్యూఢిల్లీ, జనవరి 21 — మొన్న ఆదివారంనాడు సంభవించిన భూకంపంలో మృతుల సంఖ్య 51కి పెరిగింది.

పెక్కు మంది సైనికులు కూడా మరణించి వుండవచ్చునని అంటున్నారు.

కరీంనగర్ జిల్లాకు తగినన్ని ఎరువులు

మంత్రి శ్రీ చొక్కారావు హామీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కరీంనగర్, జనవరి 22 — కరీంనగర్ జిల్లాకు తగినన్ని ఎరువులు సరఫరా చేయగలనని వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కె. చొక్కారావు ఇటీవల జిల్లా పరిషత్తు సమావేశంలో ప్రసంగిస్తూ హామీ ఇచ్చారు. అయితే అవి సక్రమంగా పంపిణీ అయ్యేట్టు చూడవలసిందిగా అధికారులను కోరారు.

సక్రమంగా ఎరువుల అధికంగా వాడినందువల్ల ఎక్కువ దిగుబడి రాదని ఆయన తెలిపారు.

పట్టణాల పరిసరాలందు కేటాయించే నిధులు అర్థికాభివృద్ధికి, సత్వరం పరిశ్రమలు నిచ్చే పరిశ్రమలకు కేటాయించినదేనా, రోడ్లు, భవనాలు నిర్మించడం కోసంకాదని మంత్రి స్పష్టపరచారు.

జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ వి. శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.

రెండవ సమావేశంలో నిరిక్షణ సమితి ప్రెసిడెంటు శ్రీ పి. వెంకటరెడ్డి, జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

విజయవాడ నుంచి 'వాణి' పత్రిక విడుదల

("ఆంధ్రజ్యోతి ప్రతినిధి")

విజయవాడ, జనవరి 21 — విజయవాడ నుండి వెలువడిన 'వాణి' పత్రికను శ్రీ విశ్వనాథ సత్యనారాయణ నేటి సాయంత్రం ఇక్కడ ఆకాశవాణి కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆవిష్కరించారు.

ఆకాశవాణి స్టేషన్ డైరక్టరు, వాణి ఎడిటర్ శ్రీ దాసాంధ్రపు రజనీకాంతరావు స్వాగతం చెప్పారు.

వాణి లోగడ సంపాదకుడు శ్రీ అతంట జానకిరాం మాట్లాడుతూ, శ్రీ రజనీకాంతరావు భగీరథ ప్రయత్నంవల్ల వాణి ప్రచురణ మద్రాసు నుంచి విజయవాడకు మారిందని అన్నారు.

శ్రీయుతులు ఎటుకూరి బలరామమూర్తి, వి.వి. నరసింహారావు, ఎస్. ఎస్. మూర్తి "వాణి" పత్రిక జనార్పణ పొందేటందుకు తగు సూచనలను చేశారు.

సమావేశానికి ఆంధ్రవిశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ శ్రీ ఎం.ఆర్. అప్పారావు అధ్యక్షత వహించారు.

సదానంతరం శ్రీ పెద్దాడలం సత్యనారాయణశర్మ బృందం 'పద్మనాభనాయణ' నృత్యనాటకాన్ని ప్రదర్శించారు.

జబల్‌పూర్ ఉపఎన్నికలో కాంగ్రెసు పరాజయం

జబల్‌పూర్, జనవరి 21 — ప్రతిపక్షాలు సమర్థించిన ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ కారద్ యాదవ్ జబల్‌పూర్ నియోజకవర్గంనుంచి లోక్‌సభకు జరిగిన ఉప ఎన్నికలో గెలుపొందినట్లు నేడు ప్రకటించారు.

శ్రీ కారద్ యాదవ్ అనే మీ పక్షం కాంగ్రెసు అభ్యర్థి శ్రీ రవిమోహన్‌పై 87 వేలకు పైగా ఓట్ల అధిక్యతతో విజయం సాధించారు.

ఈ నియోజకవర్గానికి జరిగిన ముక్కోణపు పోటీలో శ్రీ కారద్ యాదవ్‌కు 1,73,020 ఓట్లు రాగా, కాంగ్రెసు అభ్యర్థి శ్రీ రవిమోహన్‌కు 85,667 ఓట్లు వచ్చాయి. మూడవ అభ్యర్థి అయిన ఇండిపెండెంట్ శ్రీ మహాదేవ్ శ్రీపాల్ మిశ్రాకు 5203 ఓట్లు లభించాయి.

శ్రీ యాదవ్ అభ్యర్థిత్వాన్ని జనసంఘ్, సోషలిస్టు పార్టీ, భారతీయ లోక్‌దళ్, సంస్థా కాంగ్రెసు, మార్క్సిస్టు పార్టీ, పక్షాలకు కార్యకర్తలు బలపరచారు.

కాంగ్రెసు అభ్యర్థిని కమ్యూనిస్టుపార్టీ బలపరచింది.

మధ్యప్రదేశ్‌లో జబల్‌పూర్ కాంగ్రెసుకు బలమైన స్థానంగా పరిగణింపబడుతున్నది. ఇప్పుడు తన అభ్యర్థి ఓటమి పొందడం కాంగ్రెసుకు గట్టి దెబ్బగా పేర్కొంటున్నారు. ఈ స్థానంలో 1971 నాటికి కీ. శే. సేఠ్ గోవిందదాస్ గెలుపొందుతూ వచ్చారు.

"ఘోర పరాజయం"

"ఇది ఘోర పరాజయం. ఇందుకు విచారిస్తున్నాము" అని మధ్యప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ కె. ఎన్. మెహతా ఎన్నిక ఫలితంపై వ్యాఖ్యానించారు. "ఇప్పుడు కొంత ఆత్మ పరిశీలన అవసరం" అని ఆయన అన్నారు.

రాష్ట్ర జనసంఘం కార్యదర్శి శ్రీసుందర్ లాల్ సహాయ శ్రీ కారద్ ఎన్నిక "ప్రజల విజయం"గా అభివర్ణించారు.

"కాంగ్రెసు వ్యతిరేక వెల్లువ" కారణంగా ఈ పరాజయం సంభవించిందని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నందకిశోర్ శర్మ వ్యాఖ్యానించారు.

శ్రీ జ్యోతిర్మయి బసు వ్యాఖ్య

జబల్పూర్‌లో లభించిన ఘనవిజయం అధికార కాంగ్రెసు ప్రజల్లో జరిపిన "కాంపెయిన్ సర్వే" ఫలితమని సి. పి. ఎం. నాయకుడు శ్రీ జ్యోతిర్మయి బసు వ్యాఖ్యానించారు. ప్రజలను ఎల్లకాలం మోసగించడం సాధ్యకాదని తాము ప్రధానికి ఎన్నో సార్లు ఇదివరకే హెచ్చరించామని ఆయన అన్నారు.

'రష్యా అనుకూల విధానాలపై ప్రజలు యిచ్చిన తీర్పు'

జబల్‌పూర్ ప్రతిపక్షాలు లభించిన విజయం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అనుసరిస్తున్న ఆంతరిక విధానాలకు వ్యతిరేక. ప్రజా వ్యతిరేక. పాలిసు. రష్యా అనుకూల విధానాలు ప్రజల వ్యతిరేకతను ప్రతిబింబిస్తున్నవి భారతీయ లోక్‌దళ్ నాయకుడు శ్రీ రాజ్ నారాయణ్ పేర్కొన్నారు.

రాష్ట్ర గవర్నర్ల బాధ్యతలు

విద్యోగులు సభలో శ్రీ ఖందూభాయ్ వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 22 — రాష్ట్ర ప్రభుత్వానికి సలహా నివ్వడం, హెచ్చరించడం, అవసరమైతే ప్రోత్సహించడం గవర్నర్ల పాత్ర అని ఆంధ్రప్రదేశ్ గవర్నరుగా పనిచేసిన విరమణ చేస్తున్న శ్రీ ఖందూభాయ్ దేశాయ్ నిన్న ఇక్కడి పేర్కొన్నారు.

తనకు వీడ్కోలు చెప్పేనిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ, గవర్నరు స్థానం విలక్షణమైన దన్నారు.

లెజిస్లేటర్‌కు ముఖ్యమంత్రి బాధ్యుడు. అయితే గవర్నరు మాత్రం బాధ్యుడుకాదని ఆయన పేర్కొన్నారు.

రాజ్యాంగం ప్రకారం గవర్నరు చర్యలను లెజిస్లేటర్‌లో సమర్థించడానికి అనుమతి వుండదనీ, అయితే తాను తన విధులను స్వతంత్రంగా నిర్వర్తించడానికే కృషి చేశానని శ్రీ దేశాయ్ అన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు శ్రీ దేశాయ్ విదిపనిర్వహణలో చూపిన హుందాతనాన్ని శ్లాఘించారు.

విజయవాడలో ఫిబ్రవరి 7 న రచయితల సభలు

హైదరాబాద్, జనవరి 21 — విజయవాడలో ఫిబ్రవరి ఏడవ తేదీనుంచి ప్రారంభమయ్యే ఏడవ తెలుగు రచయితల మహాసభలు కర్ణాటక శాసనసభ స్పీకర్ శ్రీమతి నాదిగత్తమ్మ అధ్యక్షత వహిస్తారు.

సాహిత్య అకాడెమి అధ్యక్షుడు శ్రీ బి. గోపాలరెడ్డి సమావేశాన్ని ప్రారంభిస్తారు. ప్రముఖ ఎలనచిత్ర నటి శ్రీమతి దాసరి రామకృష్ణ పుస్తక ప్రదర్శనను ప్రారంభిస్తారు.

మూడు రోజులపాటు జరిగే ఈ మహాసభల సందర్భంగా వివిధ సాహిత్య అంశాలపై అయిదు గోష్ఠులు జరుగుతాయి.

ఇండియా, అమెరికా మధ్య వాణిజ్యాభివృద్ధికి చర్యలు

వాషింగ్టన్, జనవరి 21 — వాణిజ్యరంగాలలో భారత ప్రభుత్వ సంస్థలతోసహా భారతీయ వ్యాపార సంస్థలకు, అమెరికన్ వ్యాపార సంస్థలకు మధ్య పరస్పర సంబంధాలను ప్రోత్సహించే విధంగా "సంయుక్త వ్యాపారమండలి" ఏర్పాటుకు ఇండియా అమెరికాలు అంగీకరించాయి.

ఇండో-అమెరిన్ జాయింట్ కమిషన్‌కు చెందిన అర్థిక, వాణిజ్య సబ్ కమిషన్ రెండు రోజులపాటు జరిపిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయం కుదిరింది.

జాయింట్ కమిషన్ చర్చల మార్పిలో ఇక్కడ సమావేశం కావలసివుంది.

అమెరికాకు ఇండియా ఎగుమతులను ప్రోత్సహించే యోజనను అకాండను భారతీయ ఉద్యోగులు వ్యక్తపరుస్తున్నారు. ఇండియా ఎగుమతులు చేయగల వస్తువుల జాబితాను అమెరికాకు అందజేయడానికికూడా వారు అంగీకరించారు.

1974 లో ఇండియా, అమెరికాలమధ్య సూచకోష్ఠకాలపై మేరకు వాణిజ్యంజరిగింది. అమెరికానుంచి ఇండియా పెద్దమొత్తం ఆహారధాన్యాలు కొనుగోలు చేయడంవల్ల ఈ వాణిజ్యంలో అమెరికాకు ఇండియా అదనంగా 21 కోట్లు ఇవ్వవలసి వచ్చింది.

గత రెండురోజులుగా జరిగిన సబ్-కమిషన్ సమావేశానికి అమెరికా అర్థిక వ్యవహారాల సహాయ మంత్రి థామస్ ఎండర్స్, భారత అర్థిక మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ ఎం. జి. కౌల్ నాయకత్వం వహించారు.

ఇండియాకాలమధ్య వాణిజ్యాన్ని పెంపొందించడంకు ప్రాధాన్యతగల వస్తువుల జాబితా మార్పిడికి రెండు దేశాలవారు అంగీకరించారు.

ఎరువులు, క్రిమి సంహారక మందులలో మార్కెట్ పరిస్థితి గురించి ఈ సబ్ కమిషన్‌కు సమగ్రమైన సమాచారం అందినది.

ప్రభుత్వరంగంలో సహా ఇండియాలో అర్థిక సంబంధాలను పెంపొందించుకొనడానికి అమెరికా సుముఖత చూపడం ఇదే ప్రథమం.

ఇరవయిమూడు వాణిజ్యం విషయంలో తాము ఎక్కువ ఆసక్తి చూపుతామని, ఏడు దేశంలోని ప్రయివేటు రంగంలో ఇండియా తనకు తానుగా చర్చలు జరపాలని స్పష్టంచేసింది.

ఇండియాలో ఆదారమైన అం

పనులు కోల్పోయిన, రిటైరైన కార్మికులకు ఉచిత వైద్యం

కేంద్ర మంత్రి శ్రీ రఘునాథరెడ్డి హామీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గూడూరు, జనవరి 22— ఎటువంటి పక్షపాతం లేకుండా పనులు కోల్పోయిన కార్మికులకు, రిటైర్ అయిన కార్మికులకు వైద్య సహాయం అధికంగా అందే విధంగా కేంద్ర కార్మిక మంత్రి శ్రీ రఘునాథరెడ్డి మొన్న సాయంత్రం ఇక్కడకు 17 మైళ్ళ దూరానగల కరిచేడు వద్ద మైకా కార్మికులు, కార్మిక పండేపు శాఖ ఏర్పాటుని ఉద్దేశించిన సభలో ప్రకటించారు.

కార్మికుల ప్రయోజనంకోసం మైకా గనుల కార్మిక పండేపు విధి ఆ పీసును నెల్లూరు నుంచి కరిచేడుకు మార్పించగలమని హామీ ఇచ్చారు.

నెల్లూరు జిల్లాలో కార్మికుల సమస్యలను పరిశీలించడానికి ఫుల్‌టైమ్ లేబర్ వెల్ఫేర్ ఆఫీసర్‌ను నియమించగలమని శ్రీ రఘునాథరెడ్డి అన్నారు.

పండేపు కిట్టుకు సముచితంగా ఉపయోగించడానికి ప్రయోజనకరమైన ప్రతిపాదనలను రూపొందించడానికి ఏప్రిల్ లో కార్మికశాఖకు చెందిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగుల సమావేశం కావాలని కేంద్ర మంత్రి అడిగారు.

భగవం గ్రామంనుంచి పరిశీలించడానికి నిర్ణయించిన అనుమతి అక్కడే వుండాలని అడుగు అక్కడికక్కడే ఉత్తర్వులు జారీచేశారు.

నెల్లూరు ఐ. ఎన్. టి. యు. వి ప్రెసిడెంట్ శ్రీ ఎల్. వి. కృష్ణారెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

మైకా గనుల కార్మికుల పండేపు పథకం కింద 25 లక్షల రూపాయలు కలదని, ఆ సొమ్ము సక్రమంగా ఉపయోగపడేదిగా లేదని, కార్మికుల అవసరాలకు సరిపడే విధంగా ప్రస్తుత పథకాన్ను సవరించాలని శ్రీ కృష్ణారెడ్డి సూచించారు.

ఆంధ్రప్రదేశ్ మైకా గనుల కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ సి. సుబ్బయ్య ప్రసంగిస్తూ, ఆంధ్రప్రదేశ్‌లో మైకా కార్మికుల వేతనాలను సవరించడానికి తగిన చర్యలు తైకొనాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

చనిపోయిన కార్మికులకు నష్టపరిహారం త్వరగా చెల్లించడానికి చర్యలు తైకొనాలని కూడా శ్రీ సుబ్బయ్య కోరారు.

శ్రీయుతులు మహబూబ్ బాషా, రామకృష్ణయ్య, సి. వి. సుబ్బయ్య, ఎం. వి. కృష్ణమూర్తి ప్రసంగించారు. శ్రీ హెచ్. కె. బాబు, ఆర్. వి. దానం, కె. వేణుగోపాల రెడ్డి చర్చలలో కేంద్ర మంత్రి వెంట వున్నారు.

అంతకుముందు, కలరా వ్యాధితో మరణించిన కార్మికుల కుటుంబాలకు మంత్రి శ్రీ రఘునాథరెడ్డి 700 రూపాయలు అందజేశారు.

136 కుటుంబాలకు ఏడు బస్తాల బియ్యం ఉచితంగా ఇచ్చారు.

ఆస్తి హక్కులు

గూడూరు ప్రభుత్వ కళాశాలలో ప్రసంగిస్తూ, వ్యక్తి భద్రత కోసమే ఆస్తి వుండాలనీ, సమాజంనుంచి పెత్తనం వహించడానికి దారితీసే ఆస్తిహక్కులను ప్రభుత్వం రద్దుచేయాలని శ్రీ రఘునాథరెడ్డి అన్నారు.

ప్రకాశ్యాస్యం. పెట్టబడిదారీ విధానం ఏకకాలంలో కొనసాగాలనటం వీలుపడదు.

ప్రపంచ పంపులో నాల్గింట మూడు వంతుల పంపును నాల్గవ వంతు దేశాలు పంచుకొన్నాయని, ముఖ్యంగా ఇండియా జనాభాలో మూడు శాతం ప్రజలకు మొత్తం పంపులో నాల్గింట మూడువంతులు కలదని అన్నారు.

దేశజనాభాలో నూటికి 50 మంది దుర్భర దారిద్రం అనుభవించుచున్నారని, మౌలికమైన ఆర్థిక సంస్కరణలలో సమానత్వం సాధించాల్సిన బాధ్యత ప్రభుత్వం లక్ష్యమని శ్రీ రఘునాథరెడ్డి అన్నారు.

సన్నకారు రైతుల అభివృద్ధి

రాష్ట్ర ఆర్థిక సహకార శాఖ మంత్రి శ్రీ ఎన్. వెంకటరామిరెడ్డి మొన్న కోట గ్రామంలో కీ విలేజ్ పెంటను ప్రారంభించారు.

ఆంధ్రప్రదేశ్‌లో 12 జిల్లాలలో పథకాలను ప్రారంభించడానికి కేంద్రప్రభుత్వం అనుమతించింది. ఈ పథకంవల్ల సన్నకారు రైతులకు ప్రయోజనం కల్గుతుంది. ఈ సంవత్సరం ఆరు జిల్లాలలో కార్యక్రమాలు ప్రారంభం కానున్నవి ఎకటేశం.

ఈ సంవత్సరం నెల్లూరు జిల్లా ఎన్నికైంది. ఒక్క నెల్లూరు జిల్లాలోనే 4 మిగిలిన 10 కోట్ల వ్యయపుపుతుందని అన్నారు.

ఈ పథకం వల్ల నెల్లూరు జిల్లాలో 50 వేలమంది సన్నకారు రైతులకు ఐదు సంవత్సరాల వ్యవధిలో ప్రయోజనం చేకూరుతుందని శ్రీ వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు.

సభకు శాసనసభ్యుడు శ్రీ ఎన్. శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షత వహించారు.

సభ సంస్థకశాఖ డైరెక్టరు డాక్టర్ షీరాత్ ప్రసంగించారు.

డిప్యూటీ డైరెక్టరు శ్రీ సాంబశివరావు కీ విలేజ్ సెంటర్ పథకం ప్రాముఖ్యతను వివరించారు.

సమితి ప్రెసిడెంట్ శ్రీ ఎన్. చంద్రశేఖర రెడ్డి స్వాగతం చెప్పారు.

బెంగుళూరు, జనవరి 22— కర్నాటక విశ్వవిద్యాలయ(ధార్వార్)వైస్-ఛాన్సలరీ కుమారి ఎం. జయలక్ష్మి ఇటీవల ఇక్కడ మృతిచెందారు అమెరికాయన్ను 58 సంవత్సరాలు.

కడపజిల్లాలో ఆహార ధాన్యాల అక్రమ నిల్వలు

సమాచారం ఇచ్చినవారికి బహుమతులు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కడప, జనవరి 22— ఆహారధాన్యాల అక్రమ నిల్వలకు సంబంధించిన సమాచారాన్ని అధికారులకు తెలియజేసినవారికి బహుమతులు ఇచ్చే పథకాన్ని కడప జిల్లా అధికారులు రూపొందించారు.

ఈ మేరకు సర్క్యులర్ వెలువడింది.

జిల్లాలో ఎక్కడైనా ఆహార ధాన్యాలు అక్రమంగా నిల్వచేసినట్లుకనుగొనినట్లయితే సమాచారం అందజేయాలని, అలా సమాచారం ఇచ్చినవారికి బహుమతులు లభించగలవని, అంతేగాక పట్టుబడిన స్టాకులో 50 శాతం ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ఇవ్వడం జరుగుతుందని ఆ సర్క్యులరులో వుంది.

కడప జిల్లాలోని పట్టణ ప్రాంతాలలోకి సమీప గ్రామాల నుంచి బియ్యం, సూకల మూటలను తీసుకొని వచ్చేవారిని పోలీసులు అడుకాయించి దెబ్బతిస్తున్నారని పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఆనంద్ రావ్ దృష్టికి తీసుకొనిపోగా పోలీసులకు ఆ లాంటి లక్ష్యాలు ఏమీ ఇవ్వలేదని, పోలీసులు అడుకాయించుకున్నట్లు విచ్ఛిన్నమైన పిర్యాదులు చేసినట్లయితే చర్యలు తైకొనగలమని అన్నారు.

ఎగుమతుల ప్రాధాన్యంగల పరిశ్రమలు

గిరిజన సహకార సంస్థ రూపొందించనున్నట్లు వెల్లడి

విశాఖపట్నం, జనవరి 22— గిరిజనులకు తగిన ఉపాధి కల్పించి, ఎగుమతులను అభివృద్ధి చేసే విధంగా గిరిజన సహకార సంస్థ ఎగుమతి ప్రాధాన్యంగల పరిశ్రమల పరిశ్రమను పెట్టాలని రూపొందించింది.

అటవీ ఉత్పత్తులను పట్టణ యూనిట్. అమ్మకాలకు ముడిసరుకుగా ఎగుమతి చేయడం ఈ పథకాల ఉద్దేశ్యం.

సంస్థ రూపొందించిన ప్రాజక్టు ఏపేరలో పెట్టగల్గు ఉనికిలోకాయలు. ముడిపిట్టలు, చింతపండు తదితర అటవీ ఉత్పత్తులను ప్రాసెస్ చేయడానికి నిర్దేశించాయి.

ఈ ఉత్పత్తులనుంచి రసాయనాలు, మందుల పరిశ్రమలను ఉపయోగించే ముఖ్యమైన కెమికల్స్ తయారుచేయడానికి దగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిశోధన సంస్థలు అభివృద్ధి చేశాయి.

ఈ పరిశ్రమలను 3.4 లక్షల రూపాయల పెట్టుబడులతో నెలకొల్పవచ్చునని వివరించారు.

గిరిజన సహకార సంస్థ ఇప్పటికే కొత్త జిల్లాలో ఉనికిలోకాయల క్రషింగ్ యూనిట్ నెలకొల్పింది.

ఆదాయం పన్ను అధికారుల దాడి

డిసెంబరు 31 లో అంతమయ్యే కాలానికి ముందు నాలుగు నెలలో ఆదాయం పన్ను శాఖ అధికారులు విశాఖ, త్రివేంద్రం, తూర్పుగోదావరి జిల్లాలలో 48 లక్షల రూపాయల మేరకు పన్నులు ఎగవేత కేసులను పట్టుకున్నారు.

ఆదాయం పన్ను శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ సర్వోత్తమకుమార్ మొన్న ఈ విషయం తెలిపారు.

వెంకటాచలం సమితిలో లిఫ్ట్ ఇరిగేషన్ పథకం

ప్రభుత్వసహాయంలేకుండా గ్రామప్రజల నిర్మాణం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, జనవరి 22— ప్రభుత్వంపై ఏ మాత్రం ఆధారపడకుండా వీరాలతో నెల్లూరుజిల్లా వెంకటాచలం సమితి కందమూరు గ్రామం ప్రజలు కందమూరు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని పూర్తిచేసుకున్నారు.

ఈ పథకానికి రాష్ట్ర మైనర్ ఇరిగేషన్ మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ప్రజల కృషిని ఆయన ప్రశంసించారు.

కందమూరు లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి 50 వేల రూపాయలు వ్యయమైంది.

రాజకీయభేదాలను పక్కనపెట్టి గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి కలసికట్టుగా శ్రమ చేయాలని గ్రామస్థులకు విజ్ఞప్తిచేశారు.

కందూరు కాల్వకిందగల కందమూరు చెరువుక్రింద 600 ఎకరాలు సాగులోకి వస్తుంది.

గ్రామాలకు విద్యుత్ సరఫరా చేయించాలని, గిరిజనులకు ఇండ్లు కేటాయించాలని గ్రామస్థులు చేసిన విజ్ఞప్తులు మాట్లాడుతూ ఈ విషయంలో తన వంతుకృషి ఉపయోగించగలనని శ్రీ వెంకటరెడ్డి అన్నారు.

సభకు కొనసనప్పుడు శ్రీ నానాదాస్ అధ్యక్షత వహించారు.

మోపూరు

వెంకటాచలం సమితి దక్షిణ మోపూరు గ్రామంలో జరిగిన బహిరంగసభలో ప్రసంగించుతూ సామాజిక న్యాయం, ఆర్థిక సమానత్వం సాధించడానికి ప్రభుత్వం కూపన స్కరణలు లాంటి చర్యలు తైకొంటున్నదని మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి అన్నారు.

శ్రీ ఆనం భక్తవత్సలరెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీ పర్వూరు కోదండ రామి రెడ్డి, ఎం. నానాదాస్ ప్రసంగించారు.

మంత్రి శ్రీ వెంకటరెడ్డి హరిజనవాడను సందర్శించారు.

పంచాయతీ ఆఫీసు ప్రారంభం

వెంకటాచలం సమితి ముదుమాడి గ్రామంలో 5000 రూపాయల వ్యయంతో నిర్మించిన పంచాయతీ ఆఫీసుకు మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి ప్రారంభోత్సవం చేశారు

శ్రీ ఆనం భక్తవత్సలరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు నానాదాస్, ఎం. కోదండరామిరెడ్డి, కె. రమణారెడ్డి ప్రసంగించారు.

ఎన్. సి. సి. శిబిరం

ఎన్. సి. సి. సీనియర్, జూనియర్ క్యాడెట్లకు వయస్సుగల శిక్షణ శిబిరం ఇటీవల ఇక్కడ పదిరోజులపాటు జరిగింది.

ఈనెల 6వ తేదీనుంచి జరిగిన ఈ శిబిరంలో మొత్తం నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు జిల్లాలకు చెందిన 600 మంది ఆఫీసర్లు, క్యాడెట్లు పాల్గొన్నారు.

లూబ్రికేటింగ్ ఆయిల్ ఫ్యాక్టరీ

20 కోట్లతో పర్లాండలో నిర్మించనున్నట్లు మంత్రి శ్రీ అంజయ్య వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, జనవరి 22— రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ టి. అంజయ్య మొన్న ఇక్కడ రోడ్డు రవాణా సంస్థ పబ్లిక్ వినోదపు అలంపోటీలకు ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ త్వరలో పర్లాండ వద్ద 20 కోట్ల రూపాయల వ్యయంతో లూబ్రికెంటుగా ఉపయోగించే అమదం నూనె పరిశ్రమ ఏర్పాటు చేయడం జరుగుతుందని శ్రీ అంజయ్య తెలియజేశారు.

ఉద్యోగుల సంక్షేమం కొరకు వన శక్తి కొంత కృషిచేస్తానని అయన హామీ యిచ్చారు. ఆర్. టి. సి. బస్సులను స్టేజీ పద్ధతి అవడంలేదని, ప్రజల పనస్సులలో వున్న పొరపాటు అభిప్రాయాలను తొలగించడానికి ప్రయత్నించ వలసిందని ఆయన కార్మికులను కోరారు.

డివిజనల్ మేనేజర్ శ్రీ ఎం. మల్లన్న స్వాగతం చెప్పారు. తమ డివిజన్‌లో 150 ఆర్. టి. సి. బస్సులు, 150 ప్రయివేట్ బస్సులు నడుస్తున్నాయని ఆయన చెప్పారు.

శ్రీ కరవది వెంకటేశ్వర్లు కూడా సభలో ప్రసంగించారు.

కొలత స్థానిక ఆర్. టి. సి. ఉద్యోగుల సంఘం నాయకులు మంత్రికి మెమొరాండం సమర్పించారు.

డిపో మేనేజర్ శ్రీ పి. భాస్కరరావు వందన సమర్పణ చేశారు.

పల్లెలు - బస్తీలు

హుజూరాబాద్

హుజూరాబాద్ [illegible] జిల్లా కలెక్టర్ [illegible] సమర్పించిన నివేదిక [illegible] హుజూరాబాద్ తహసీల్దార్ [illegible] సందర్శించి [illegible] ఎవ్వరు [illegible] చేయగలుగుతున్నారు. [illegible] టివి పరిశీలించారు. [illegible] మరియు గృహ నిర్మాణాలగురించి సమితి అధ్యక్షుడు శ్రీ కె. కాయిరెడ్డి, వి. డి. ఓ. శ్రీ జి. లక్ష్మణస్వామితో చర్చలు జరిపారు.

సమితి సాధించిన ప్రగతి గురించి ఆయన సంతృప్తి ప్రకటించారు.

అనంతరం కలెక్టరు జిల్లా అధికారులతో కలిసి జమ్మికుంటలో జరిగిన "భూ జల సంపద అభివృద్ధి సహకార సంస్థ" సమావేశంలో పాల్గొన్నారు.

జాతీయ బ్యాంకులనుంచి సంస్థకు ఋణాలు మంజూరుకుగై కొనవలసిన చర్యల గురించి ఆయన సమీక్షించారు. కమలాపురం కానసనప్పుడు శ్రీ సి. అన్నారెడ్డి మాట సమావేశానికి హాజరయ్యారు.

మెట్పల్లి

మెట్పల్లి, జనవరి. 22— మెట్పల్లి బీడీ కార్మికుల సంఘానికి ఇటీవల జరిగిన పర్వ సభ్య సమావేశంలో ఈ కిందివారు నూతన కార్యవిర్వాహక వర్గంగా ఎన్నికయ్యారు.

అధ్యక్షుడు : శ్రీ కె.ఎం. ఖుర్, వర్కింగ్ ప్రెసిడెంట్ : శ్రీ ఎం. [illegible] రషీద్, ప్రధాన ఉపాధ్యక్షుడు : శ్రీ టి. [illegible]యయ్య, ఉపాధ్యక్షులు : శ్రీ ఖరీల్ అహ్మద్, ఫైజుల్లాఖాన్, ప్రధాన కార్యదర్శి : శ్రీ ఎం. ఎ ఎత్తారీ, సంయుక్త కార్యదర్శి : శ్రీ వి. నరసయ్య, కోశాధికారి : శ్రీ ఎం ఎ ఖరీల్ ఒక ప్రధాన ఆర్గనైజింగ్ కార్యదర్శి, ఐదుగురు ఆర్గనైజింగ్ కార్యదర్శులు. ఏడుగురు కార్యనిర్వాహక సభ్యులుగాను ఎన్నికయ్యారు.

కొత్తపలస

విశాఖపట్నం, జనవరి 22— విశాఖపట్నం జిల్లా కొత్తపలసలో 14వ గ్రామీణ ఆరోగ్య, కుటుంబ నియంత్రణ కమిటీకి వైద్యశాఖ అదనపు డైరెక్టరు డాక్టర్ ఎస్. సి. వి. రమణి ఇటీవల ప్రారంభోత్సవం చేశారు కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో కార్యకర్తల్గం అధికంగా పాలుపంచుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

గ్రామాల పరిశుభ్రంగా పుంచడంలో గ్రామీణ ఆరోగ్య, కుటుంబనియంత్రణ కమిటీలకు సహకరించవలసిందిగా ఆమె యువకులకు విజ్ఞప్తి చేశారు.

కర్నూలు జిల్లాలో రైతులకు ఎరువుల పంపిణీ

—పరిషత్తు సమావేశంలో పలువురి విమర్శ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, జనవరి 22— కర్నూలు జిల్లా జిల్లాపరిషత్తు మొన్న చైర్మన్ శ్రీ ఎం. లక్ష్మీకాంతరెడ్డి అధ్యక్షతన సమావేశమై 1974—75 సవరించిన బడ్జెట్‌ను, 1975—76 బడ్జెట్ ప్రతిపాదనలను ఏకగ్రీవంగా ఆమోదించారు.

1975—76 బడ్జెట్ ప్రారంభ నిల్వ కోటి 63 లక్షల 88 వేల 540 రూపాయలు కాగా ముగింపు నిల్వ కోటి 69 లక్షల 42 వేల 100 రూపాయలు.

ఈ బడ్జెట్‌లో మంచినీటి సరఫరా పథకానికి 29 లక్షల 88 వేల రూపాయలు కేటాయించారు. ఇతర కేటాయింపులు ఇలా వున్నాయి

జిల్లాలో పంచాయతీ భవనాల మరమ్మత్తులు పూర్తి చేయడానికి 90 వేలు, సాంఘిక సంక్షేమ పథకాలకు 6 లక్షల 96 వేలు, కమ్యూనికేషన్‌లకు 230 వేలు, ఉన్నత విద్యకు 10 లక్షల 55 వేల 800 రూపాయలు, మైనర్ ఇరిగేషన్ పథకాలకు 68 వేలు, నాంఫిక, సంక్షేమపథకాలకు ప్రత్యేకంగా కేటాయించారు.

బడ్జెట్‌లో దళితవర్గాలకు 15 శాతం, షెడ్యూల్డ్ కులాలకు మూడు శాతం, శ్రీశైలం సంక్షేమ పథకాలకు అయిదు శాతం కేటాయించారు. అంటే ఈ పథకాలకు మొత్తం 168 వేలు. 33700, 56200 రూపాయలు లభిస్తాయి.

జిల్లాలో ఎరువుల పరిస్థితి

జిల్లాలో ఎరువుల పరిస్థితి సంతృప్తికరంగా వున్నదని, బనగానపల్లి నుంచి మినహా ఏ సమితి నుంచి ఈ విషయంపై ఎట్టి పిర్యాదులు లేవని జిల్లా కలెక్టరు చెప్పారు.

ఎరువుల కొరతలేదని, అవసరాలను అనుగుణంగా ఎరువులను సరఫరా చేయవచ్చునని కలెక్టర్ చెప్పారు.

ఎరువుల సరఫరాలో ఎట్టి అవకతవకలను అరికట్టాలని వుండబోదని ఆయన హామీ ఇచ్చారు.

బుంగపట్నం అనకపల్లి లెవల్ కాల్వ 50 వేల ఎకరాలకు పైగా సాగు నీటిని అందిస్తుందని, ఒక్క నెల్లూరు జిల్లాలోనే 4 మిగిలిన 10 కోట్ల వ్యయపుపుతుందని అన్నారు.

ఈ పథకం వల్ల నెల్లూరు జిల్లాలో 50 వేలమంది సన్నకారు రైతులకు ఐదు సంవత్సరాల వ్యవధిలో ప్రయోజనం చేకూరుతుందని శ్రీ వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు.

సభకు శాసనసభ్యుడు శ్రీ ఎన్. శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షత వహించారు.

సభ సంస్థకశాఖ డైరెక్టరు డాక్టర్ షీరాత్ ప్రసంగించారు.

డిప్యూటీ డైరెక్టరు శ్రీ సాంబశివరావు కీ విలేజ్ సెంటర్ పథకం ప్రాముఖ్యతను వివరించారు.

సమితి ప్రెసిడెంట్ శ్రీ ఎన్. చంద్రశేఖర రెడ్డి స్వాగతం చెప్పారు

అంతకుముందు ఆంధ్రప్రదేశ్ రెజిస్ట్రేటివ్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య జిల్లా పరిషత్తు సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు

నాగిరెడ్డిపల్లి హత్య కేసులో శిక్షలు

("ఆంధ్రజ్యోతి" ఎలినిధి)

హైదరాబాద్, జనవరి 22— మెదక్ జిల్లా నాగిరెడ్డిపల్లి గ్రామంలో గత సంవత్సరం జూలై 21 వ తేదీ రాత్రి మహ్మద్ ఖమర్ అలీ హత్యకు కారకులైన ఎం. గోవాలరెడ్డి, పి. నారాయణరెడ్డి, బాలయ్య, అంబయ్యలకు యావజ్జీవిత కారాగార శిక్ష విధిస్తూ, సంగారెడ్డి అడిషనల్ జడ్జి పరిపూర్ణ గత వారం తీర్పు చెప్పారు.

జోగిపేట తాలూకా ఛారదార్ గ్రామములో గత జూన్ 21వ తేదీన చేమన్న దుర్గయ్యను హత్యచేసినందుకు కొన్నాళ్ల క్రితమే యావజ్జీవపైదలకడి, 11 మందికి మూడు సంవత్సరాలు 11 మందికి సంవత్సరం చొప్పున శిక్షను విధిస్తూ న్యాయమూర్తి పరిపూర్ణ తీర్పు చెప్పారు.

ఈ రెండు కేసులను రాష్ట్ర గూఢచారి శాఖ దర్యాప్తు చేసింది.

పాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీ, సెనెట్ సంయుక్త సమావేశంనుంచి ఎలిమినేటు గత సోమవారంనాడు వాకౌట్ చేసినట్టు ఇస్లామాబాద్ వార్త.

కంచి శంకరాచార్య కాకినాడ రాక

కాకినాడ, జనవరి 22— ఉత్తర భారతదేశాల పర్యటనలో ఉన్నారు. ఈ పర్యటించిన అనంతరం కంచికామకోటి పీఠాధిపతి శంకరాచార్య కడచిన శుక్రవారంనాడు ఇక్కడికి అరుదెంచారు.

1973 ఫిబ్రవరి ఎనిమిదవతేదీన కాలినడకన పర్యటన ప్రారంభించిన స్వామి [illegible] 19.5 మార్చి ఆఖరున తన కేంద్రానికి చేరుకొనగలరని అశిస్తున్నారు. ఫిబ్రవరి రెండవవారంలో విజయవాడ చేరుకుంటుంది తూర్పు, పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాలలో పెక్కు పట్టణాలను ఆయన సందర్శిస్తారు.

ప్రతి జిల్లాలో రెడీమేడ్ దుస్తుల ఉత్పత్తి కేంద్రం

ఎల్లారెడ్డి సభలో మంత్రి శ్రీ కేశవులు వెలడి

హైదరాబాద్, జనవరి 22— ఎల్లారెడ్డిలో నెలకొల్పబడిన రెడీమేడ్ దుస్తుల ఉత్పత్తి కేంద్రాలు (పట్టుబట్టలు నేయడానికి సహకార సంఘం) ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి హాండ్‌లూమ్స్ మంత్రి శ్రీ కేశవులు అధ్యక్షత వహించారు.

శ్రీ వెంకటేశ్వర చేనేత సహకార సంఘం, తాలూకా ఎడ్యుకేటర్ సంఘం అధ్యక్షులు శ్రీ ఎస్. హనుమాండ్లు స్వాగత వినతి పలుకు ఉదివి ముఖ్యమంత్రికి సమర్పించారు.

ఈ పథకాలలో చేనేత బట్టలను బాగా గిరాకి వుంటుంది. హాండ్‌లూమ్స్ రెడీమేడ్ దుస్తులను పథకాలు పెద్దఎత్తున నడపనిశ్చయించారు. అందులకే ఇలాంటి గార్మెంట్ ఫ్యాక్టరీలను నెలకొల్పడం జరుగుతున్నదని. ప్రతి జిల్లాలో కనీసం ఒక సెంటర్ నెలకొల్పబడుతుందని. హైదరాబాద్ పట్టణంలో కూడా త్వరలోనే మరొక సెంటర్ ప్రారంభం కానున్నదని. ఇప్పటి వరకు ఈ పనులకై పెయ్యి దుస్తుల మిషనులను కొనడం జరిగిందని. ఈ గార్మెంట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ సెంటర్స్‌వల్ల చేనేత బట్టల ఉపయోగం అధికమవుతుందని. టైలరింగు (మేర) పని నేర్చుకొనే వారికి ఉపాధి కల్పన ఏర్పడుతుందని: ఆర్థికంగా ముందడుగువేసి పల్లెలు, మేర కులస్తులకు జీవనోపాధి దొరుకుతుందని. ఇదిగాక [illegible] సూలు సప్లయి. చేనేత బట్టలకు [illegible] ఎగుమతి లాంటి చర్యలను కూడా ప్రభుత్వం నిర్వహిస్తున్నదని. మంత్రి శ్రీ కేశవులు అన్నారు. పంపులు శ్రీ టి. రాజారాం శ్రీ జె. చొక్కారావుకూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

గుజ్జులకొంపలో పెద్ద అగ్నిప్రమాదం

హైదరాబాద్, జనవరి 22— ఒంగోలు జిల్లాగుండ్లకొండ శివారు గ్రామం క్రిష్ణయపాలెంలో 18 వ తేదీ మధ్యాహ్నం 12 తాలూకు గుడిసెలు దగ్ధమై పెద్దమొత్తంలో ఆస్తినష్టమైనట్టు పోలీసు ప్రధాన కార్యాలయానికి నిన్న అందిన వర్తమానం తెలుస్తున్నది

[illegible]

[illegible] ప్రదర్శిస్తున్నారు [illegible] ఆంధ్రాతీయ తలవ [illegible] సందర్భంలో నైజీరియా ప్రతినిధులు [illegible] ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు [illegible] ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు [illegible] ఫొటోలో చూడవచ్చు

రష్యాతో సామరస్య కృషి

యూదుల వలసతో నిమిత్తం లేకుండా

వాణిజ్యం కొనసాగించగలమని ఫోర్డ్ వెల్లడి

వాషింగ్టన్, జనవరి 22— యూదుల వలసతో నిమిత్తం లేకుండా సోవియట్ యూనియన్‌కు వాణిజ్యంలో వరతవతి, ప్రత్యేక సదుపాయాలులేని ప్రతిపత్తిని ఉపసంహరించవలసిందిగా అమెరికన్ కాంగ్రెస్‌ను తన ప్రభుత్వం కోరుచుందని ప్రెసిడెంట్ ఫోర్డ్ వెల్లడించారు.

ఆయన నిన్న ఇక్కడ ఒక పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ 1972 వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేసినప్పటికీ సోవియట్ యూనియన్‌తో వాణిజ్యం కొనసాగించగలనన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

జాక్సన్—వానిక్ సవరణ. పరవతిపై 30 కోట్ల డాలర్ల పరిమితి గురించి మాట్లాడుతూ ఫోర్డ్ ఇలా అన్నారు: "అటువంటి పరిమితులు ఏదేశాలకు నిధానం అమలులో ప్రెసిడెంటుకు హానికరమని నేను భావిస్తున్నాను."

టర్కీకి అయుధ సహాయం రద్దుకు కాంగ్రెసు చేస్తున్న కృషి గురించి కూడా ఆయన ఒక ప్రకటనలో ప్రస్తావించారు.

సోవియట్ యూనియన్‌లో సామరస్య సాధన కృషి కొనసాగాలనీ ఆయన చెప్పారు. సోవియట్ యూనియన్‌తో సామరస్య కృషి కొనసాగాలని, విస్తృతం కావాలని తాను అభిప్రాయపడుతున్నట్టు ఫోర్డ్ చెప్పారు.

ఇది అమెరికా ప్రయోజనాల దృష్ట్యాను, సోవియట్ ప్రయోజనాల దృష్ట్యాను కూడా అవసరమని ఫోర్డ్ అన్నట్టయింది.

రెండు దేశాలమధ్య వాణిజ్యం పెంపొందగలదన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు

వాణిజ్యం బిల్లుపై ఆంక్షలు విధించవద్దని మాస్కోకు ఎగుమతులు—దిగుమతులు సవరణపై ఆంక్షలు విధించవద్దని కాంగ్రెసు ఫోర్డ్ తిరిగి విమర్శించారు.

సోవియట్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు బ్రెజ్నెవ్‌తో తనకు ప్రత్యేక సంబంధాలు ఏవీలేవని ఆయన అన్నారు.

రెండు ప్రభుత్వాల మధ్య పెక్కుసార్లు ఉత్తరాలు ప్రత్యుత్తరాలు జరిగాయి కాని, ప్రత్యక్షంగా చర్చలు జరగలేదని ఫోర్డ్ పేర్కొన్నారు.

కాశ్మీర్‌లో అధికార స్వీకారం

షేక్ అబ్దుల్లా వివరణ

జమ్మూ, జనవరి 22— రాష్ట్రం రోజు రోజుకీ ఆర్థిక సంక్షోభంలో పడిపోతున్న దశలో తనను అధికారం స్వీకరించవలసిందిగా కోరారని షేక్ అబ్దుల్లా నిన్న అన్నారు.

అబ్దుల్లాకు అనుకూల సంస్థగా ఇటీవల ఏర్పాటు అయిన ప్రజాస్వామ్య సోషలిస్టు పార్టీ అధ్యర్యాన ఏర్పాటుచేసిన యువజన సమావేశంలో ప్రసంగిస్తూ ఆయనిలా, ఆ పదుయాష్టమైన ప్రజాశక్తి, ఎరిపాలనలో అసమర్థుల కారణంగా "పడవ మునిగిపోయే" సమయంలో తనను అధికార స్వీకరణకు ఆహ్వానించారని అబ్దుల్లా పేర్కొన్నారు.

తనకు రెండే మార్గాలున్నాయని, పడవ మునిగిపోతుంటే చూస్తూ ఊరుకోవడం లేదా పూర్తి బాధ్యతతో రావాడానికి కృషి చేయడం అనేది తేల్చుకోవలసివున్నదని ఆయన అన్నారు. రాష్ట్రం పంచిది రాదని, రాష్ట్రం, ప్రజల పేరుకు ఎన్నడనీయం అంశం చేశానని ఆయన అన్నారు.

శ్రీ డి.పి. ధార్ చర్చలు

కేంద్ర మాజీ ప్రణాళిక మంత్రి శ్రీ డి. పి. ధార్ నిన్న ఇక్కడ షేక్ అబ్దుల్లాతో చర్చలు జరిపారు.

షేక్ అబ్దుల్లా, కేంద్ర ప్రభుత్వం మధ్య కుదిరిన ఒప్పందాన్ని ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కార్యవర్గం అంతకు ముందు ఆమోదించింది.

కావేరి జలాల సమస్యను వాయ్యమైనంత త్వరగా పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వం ఆతురత చెందుతున్నట్టు కేంద్ర మంత్రి శ్రీ ఎ. వి. షిండే 20 వ తేదీన మద్రాసులో చెప్పారు.

ప్రత్యేక వ్యాసం

ఇళ్ళస్థలాల పట్టాల నిపుణుల రాక!

సాంఘిక సంక్షేమం దిశగా [illegible]

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, జనవరి 22— భూమిలేని హరిజనులకు, గిరిజనులకువారి పరిస్థితులను మెరుగుపరచడానికి భూములు ఇచ్చినంత మాత్రాన సరిపోదని ప్రభుత్వం గుర్తించిందని కోస్తాఆంధ్ర అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు శ్రీ ఆర్. దశరథరామిరెడ్డి ఇక్కడ ప్రకాశం భవనంలో జరిగిన సాంఘికసంక్షేమ దినోత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు. అందువల్ల, వారికిచ్చిన భూమిని సక్రమంగా వినియోగించుకొనేవారికి అవసరమైన సదుపాయాలు సమకూర్చాలని నిర్ణయించినట్టు ఆయన చెప్పారు.

115 కోట్ల రూపాయల పెట్

ది ఆంధ్రప్రదేశ్ డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ప్రైవేట్) లిమిటెడ్

(స్టేట్ గవర్నమెంటు అండరాటేకింగ్)

టెండరు నోటీసు

నెం. 14/EE/71-

1. అమ్మంలో డైరీ బిల్డింగ్, స్టాఫ్ క్వార్టర్లు, ఆఫీసు బిల్డింగ్, స్టోర్సు మరియు గాడేజ్ కాంపౌండ్‌వాల్ మరియు ఫెన్సింగ్, జనరేటర్ బిల్డింగ్, అదనపు గ్లాసు కట్టించుటకు, వాటరుసప్లయి ఏర్పాటుచేయుటకు, ఎమ్యులంట్ డెస్పోజల్ వర్క్సుకు, మరియు ఇంటర్నల్ రోడ్లువేయుటకు పి.డబ్ల్యు.డి. (ఆర్ & బి) రిజిస్టర్డు కంట్రాక్టర్లు మరియు జి.ఓ. యం.యస్. నెం 1077 పి.డబ్ల్యు.డి తేది 10-7-1967 కొత్త నిబంధనల ప్రకారం రిజిస్టరు అయిన ఎ.పి.డి.డి.సి (ప్రై) లిమిటెడ్ నుండి సీలువేసిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎ.పి.డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ప్రై) లిమిటెడ్, లాలాపేట, హైదరాబాద్‌వారిచే తీసుకొనబడును.

2. కంట్రాక్టుయొక్క సుమారు మొత్తము: రు. 8.50 లక్షలు. ఎక్స్టెన్షను డిపాజిట్ గా రు. 14,750/- లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎపిడిడిసి (ప్రై) లిమిటెడ్, హైదరాబాద్ వారిపేర బ్యాంక్ డ్రాఫ్టు రూపంలోను అగ్రిమెంటులో ప్రవేశమునకు హామీగా రు. 8,500/- లకు బ్యాంక్ గ్యారంటీ.

3. కంట్రాక్టు తరహా: లంప్‌సం, కంట్రాక్టు తరగతి క్లాసు II మరియు అప్రైజ్. పని పూర్తి చేయుకాలము 12 మాసములు.

4. ఎక్స్టెన్షనుపై డిపాజిట్ రోపాటు టెండరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుచే రీసుగొనుటకు 28-2-75 తేదీ మ॥ గం. 3.00 ల వరకు తమకొండి తరిగి ఆరోజు మ॥ గం. 3.15 లకు అప్పటికి హాజరుఅయిన టెండరుదారు లేదా వారి ఏజెంట్ల సమక్షములో తెరువబడును.

5. టెండరు షెడ్యూలుపేరు రు 31/- లు అకౌంట్సు ఆఫీసర్, ఎ.పి.డి.డి.సి (ప్రై) లిమిటెడ్, హైదరాబాద్ వారిపేర డ్రాఫ్టు తీసుకొని టెండరు షెడ్యూళ్ళ కొరకు పెట్టుకొనే వ్రాతపూర్వక దరఖాస్తును జనవరి ఎంపి నిర్మాణ టెండరు షెడ్యూళ్ళు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎ.పి.డి.డి.సి (ప్రై) లిమిటెడ్ లాలాపేట, హైదరాబాద్-500040 వారినుండి పొందవచ్చును. కొనసాగింపులకింద క్లాసు II మరియు అప్రైజ్ తరగతికి సీలుకంట్రాక్టుదారు రిజిస్టరు అయినట్లుగా రుజువులతో టెండరు షెడ్యూళ్ళ కొరకు పెట్టుకొనే దరఖాస్తులోపాటు జనవరి వంతారి, పైన పేర్కొన్న చిరునామాలో ఎ టెండరు షెడ్యూళ్ళు సమర్పించి చేయబడును.

6. టెండరు షెడ్యూళ్ళు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయములో 10-2-1975 తేదీనుండి 20-2-1975 వరకు కార్యాలయము పనిచేయు ఏ రోజునైనా పొందవచ్చును. టెండరు షెడ్యూళ్ళు సమర్పించుట దరఖాస్తు 10-2-1975 తేదీ మ॥ గం. 5-00 ల వరకు తీసుకొనబడును

7. ఏ కారణము చూపకుండానే ఏ టెండరునైనా లేదా అన్ని టెండరులను నిరాకరించు అధికారము ఎ.పి.డి.డి.సి కార్పొరేషన్ బోర్డు అధికారము కల్గియున్నది

8. ఇతర పూర్తి సమాచారము ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆంధ్రప్రదేశ్ డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్, లాలాపేట, హైదరాబాద్-500040 వారి కార్యాలయమునుండి పొందవచ్చును

9. పేజీ-సీల్ కవరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎ.పి. డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ప్రై) లిమిటెడ్, లాలాపేట, హైదరాబాద్-40 వారికి అందేలా చేయాలి

హైదరాబాద్
15-1-1975

ఫర్ మేనేజింగ్ డైరెక్టర్.

ఆంధ్రజ్యోతి నచిత్ర వారపత్రిక చదవండి.

శ్రీకాళహస్తి

పంచాంగం

శుక్రవారం పౌష్య 24

విజయవాడ

ఉ॥ 7.15 గాంధీమార్గము. 7.25 సుబ్బలక్ష్మి సంగీతం. 7.45 సంగీతశిక్షణ. 8.10 హైదరాబాదువారి 11.45 ఉప్పులూరి వ్రాతపుస్తక పాఠకులు. 12.05 డి. రామారావు వేణువు 6.20 చిత్రరంగగీతి 7.15 ఎంటి సీమలు. 7.45 యువవాణి. 8.15 పురపెదిక 8.30 యువవాణి. 9.30 దక్షిణ ప్రాంత సంగీత కచేరి.

హైదరాబాద్-ఎ

ఉ॥ 7.25 సంగీతపుర. 7.45 చిత్రసీమ. 8.20 సుస్వర లక్ష్మీనరసి హాస్య వయోలిన్. 12.05 సుస్వర లక్ష్మీనరసింహాస్త్ర వయోలిన్. 12.20 హిందీపాటలు. 1.40 చిత్రసీమ. 1.30 ఎరుటీమందలి శ్రీ కార్యక్రమం. 5.30 విజయవాడవలె. 6.30 చందారమాం. 6.45 మాటామంతి. 7.15 గ్రామస్థుల రేడియోగోష్ఠి. 7.45 రాష్ట్ర వికాసవేదిక 8.15 చిత్రగీతంవలెను 8.30 లలితసంగీతం చి. శోభారాణి 8.45 పద్మరూపకం. 9.15 లయవిన్యాసం ఎస్. జి ఆంజనేయులు బోలు 9.30 దక్షిణప్రాంత సంగీతకచేరి సి.కె.జి కృష్ణస్వామి నాయుడు: వాదనస్వరం.

మద్రాసు-ఎ

ఉ॥ 6.50 భక్తిసంగీతం. 7.45 చిత్రగీతం 8.00 రాజేశ్వరి పద్మనాభన్: వీణ. 12.02 జి.ఎస్. కమల. 1.00 ఫ్లూటు. 1.30 టి. శివలింగం, నాదస్వరం. 2.30 జి. పి కమల. 3.00 గం ఎ చిదంబరనాథన్. గాత్రం 8.00 నాటిక. 8.15 చెల్లిపై. 8.30 ప్రసంగం: 9.15 ఆకాశవాణి వృందగానం. 9.30 వయలినార్ కె.జి. కృష్ణన్ కుట్టినాయర్: నాదస్వరం. 10.30 చిత్రగానం.

రు నెల 25 న ఉదయం ఆటతో
విజయవాడ-కనకదుర్గా (ఎసి)లో



శ్రీలక్ష్మీనారాయణ ఫిలింస్
శ్రీ రామాంజనేయ యుద్ధం
బాపు రమణ ఎస్.వి.కోటారెడ్డి

23-1-75 గురువారం రాత్రి గం॥ 9-30 లకు విజయవాడ-హైద్రాబాద్ వివిధ భారతిలో "శ్రీ రామాంజనేయ యుద్ధం" ప్రత్యేక రేడియో కార్యక్రమం వినండి.





Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10, Editor : Narla Venkateswara Rao